చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఫిబ్రవరిలో అమరావతి నిర్మాణ పనులు

3

# ఎక్కడా.. ఆగొద్దు!!



2

దావోస్ టూర్ ముగించుకుని శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకుని.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రాష్ట్ర ప్రగతి అంశాలపై చర్చిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై సీఎం చంద్రబాబు ఫోకస్
- రాష్ట్రానికి చేరడంతోనే ఉన్నతాధికారులతో ముఖ్య సమావేశం
- ఫలప్రదమైన చర్చలను సీఎస్, సీఎంవోకు వివరించిన చంద్రబాబు
- పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధుల రాక
- ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని యంత్రాంగానికి చంద్రబాబు దిశానిర్దేశం

2

# మార్మోగిన బ్రాండ్ ఏపీ

- *డబ్ల్యుఎఫ్ వేదికపై ఏపీ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం*
- *30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు*
- *8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు*
- *బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన మంత్రి లోకేష్ దావోస్ పర్యటన*
- *విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి బయలుదేరిన యువనేత*

*ఏ లక్ష్యంతో యువనేత లోకేష్ దావోస్‌లో అడుగుపెట్టారో.. అంతకు పదిరెట్లు ఫలితంతో పర్యటన పూర్తి చేసుకుని సొంతగడ్డకు బయలుదేరారు. గడ్డకట్టే చలిప్రాంతంలో వాతావరణాన్ని లెక్కచేయకుండా ఉన్న నాలుగు రోజుల కాలాన్ని సద్వినియోగం చేసుకున్న లోకేష్ -ప్రపంచ ఆర్థిక వేదికపై 'బ్రాండ్ ఏపీ' మార్మోగేలా చేశారు. పెట్టుబడులు పెట్టాలన్న, ఉన్న వ్యాపారాన్ని విస్తరించాలన్న ఆలోచన ఏ దిగ్గజ కంపెనీకి వచ్చినా.. తక్షున ఏపీవైపు చూసేలా 'అనుకూల వాతావరణాన్ని' దావోస్ సదస్సులో బలంగా నాటిన లోకేష్ -వెళ్లినప్పటి ఉత్సాహంతోనే సొంతగడ్డకు బయలుదేరడం.. భవిష్యత్ ఫలితాలకు సంకేతం కాకపోదు. ఉన్న కొద్దిపాటి సమయాన్నే ప్రణాళికాబద్ధంగా విభజించుకున్న యువనేత -నాలుగు రోజుల సదస్సులో 30మందికి పైగా గ్లోబల్ ఇండస్ట్రియలిస్టులతో భేటీ అయ్యారు. ఒకపక్క ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూనే.. మరోపక్క నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం ఎనిమిది రౌడ్ టేబుల్ సమావేశాల్లో.. పెట్టుబడులకు రెడ్‌కార్పెట్ పరుస్తూ ఏపీ సర్కారు తీసుకొచ్చిన 'ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీ'లను విస్పష్టంగా వివరించారు. ఇన్వెస్టర్లకు కల్పించనున్న ప్రోత్సాహకాలు, పరిశ్రమానుకూల పర్యావరణ వ్యవస్థ, ఏఐ.. క్లీన్ ఎనర్జీ రంగాల్లో ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూనే 'వస్తే మీకు లాభం.. రాష్ట్రానికి లాభ'మన్న స్పష్టమైన సంకేతాలివ్వగలిగారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనించనుందో విజన్ -2047 డాక్యుమెంట్‌ను ప్రభావవంతంగా ప్రస్తావించి -'ఏపీ బ్రాండ్' గ్లోబ్‌పై మార్మోగేలా లోకేష్ సాగించిన ప్రమోషన్ అప్రతిహతం.. అనన్య సామాన్యం.*

(పూర్తి కథనం 3వ పేజీలో)



## జగన్‌కు జైల్‌మేట్

# భారీ షాక్!

- వైసీపీకి విజయసాయిరెడ్డి గుడ్‌బై
- నేడు రాజ్యసభ్య పదవికీ రాజీనామా
- మరో మూడేళ్ల పదవీ కాలం
- అదే దారిలో అయోధ్యరామిరెడ్డి?
- కేసుల భయమే కారణమా?
- పార్టీలో పెను ప్రకంపనలు
- భవిష్యత్‌పై నేతల్లో ఆందోళన



4

## నాడు ఐటీ..

# నేడు ఆర్ఈ...

- చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం
- ఆయన కృషి వల్లే ఐటీ రంగం అభివృద్ధి
- రాబోయే రోజుల్లో క్లీన్ ఎనర్జీదే కీలకపాత్ర
- 500 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



5



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంలో ఆమెను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భువనేశ్వరితో కలిసి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్నవారి వైద్యం కోసం ప్రఖ్యాత సినీ సంగీత దర్శకుడు థమన్ బృందంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలియజేశారు.

చైతన్యరథం



## కేంద్ర ఆర్థిక మంత్రితో
# సీఎం చంద్రబాబు భేటీ

- 45 నిమిషాలపాటు సాగిన సమావేశం
- ఉక్కు ప్యాకేజీ ప్రకటించడంపై కృతజ్ఞతలు
- అమరావతి, పోలవరం నిధులపైనా చర్చ

ఢిల్లీ (చైతన్య రథం): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నార్త్ బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు కొనసాగిన భేటీలో.. రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై సీఎం చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరపున విజ్ఞప్తులను ఆమె ముందుంచారు. వైజాగ్ స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు గురించి సీఎం ప్రస్తావించినట్టు సమాచారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో రాష్ట్రాభివృద్ధి, పోలవరం, అమరావతిపై చర్చించాం. విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపాం' అని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇదిలావుంటే, దావోస్ పర్యటన ముగించుకుని అర్ధరాత్రి ఢిల్లీ చేరుకున్న సీఎం విమానాశ్రయంలో ఇండోనేషియా వైద్యశాఖ మంత్రి బుడి సాదికిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

### జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'రేపటి మూల స్తంభాలుగా నేటి ఆడబిడ్డలు ప్రకాశించేలా చేస్తాం. ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సుకే మా ప్రథమ ప్రాధాన్యత. సమాన అవకాశాలు కల్పిస్తూ మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా భవిష్యత్‌ను నిర్మించేందుకు కట్టుబడి ఉన్నా'మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎక్కడా.. ఆగొద్దు!!

- దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లడంపై సీఎం ఫోకస్
- ఫలప్రదమైన చర్చలను సీఎస్, సీఎంవోకు వివరించిన చంద్రబాబు
- పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా చర్యలకు ఆదేశం
- త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధుల రాక
- ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకన్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజులపాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ-కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరునెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.



దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎస్, సీఎంవో అధికారులతో నిర్వహించిన సమావేశం



ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు విమానాశ్రయంలో కలిసిన ఇండోనేషియా వైద్యశాఖ మంత్రి బుడి సాదికిన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చటిస్తున్న దృశ్యం





ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





# మార్మోగిన బ్రాండ్ ఏపీ

- డబ్ల్యుఎఫ్ వేదికపై ఏపీ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం
- 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు
- 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9 మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు
- బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన మంత్రి లోకేష్ దావోస్ పర్యటన
- విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి బయలుదేరిన యువనేత



దావోస్: ఐదేళ్ల అరాచకపాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై యువనేత, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తమ గళాన్ని విన్పించడంలో సఫలీకృతులయ్యారు. దావోస్‌లో విజయవంతంగా తన పర్యటన పూర్తిచేసుకుని సొంతగడ్డకు బయలుదేరారు. దావోస్ వేదికగా నాలుగురోజులపాటు జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ ముఖాముఖి భేటీ అయ్యారు. తొలిరోజున స్విట్జర్లాంట్ పారిశ్రామిక వేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమవేశాలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరై ఆయారంగాల్లో ఆంధ్రప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని విన్పించారు. 9 మంది వివిధరంగాల అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధిపథంలో పయనిస్తుందో మంత్రి లోకేష్ సోదాహరణంగా వివరించారు.

### అనుక్షణం ఏపీ బ్రాండింగ్ పైనే దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికా భివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన మంత్రి లోకేష్ ఒక్కక్షణం కూడా వృథా చేయలేదు. ఒకవైపు సమావేశాల్లో పాల్గొంటూనే ఖాళీ దొరికినపుడల్లా సీఎన్‌బీసీ-టివి 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ,అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్‌కు హాజరై ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరిస్తూ పారిశ్రామికవేత్తలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అను గుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్క రణలు, ఫ్యార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగా ల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యుఈఎఫ్ ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు.

### ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!

మైనస్ డిగ్రీల ప్రతికూల వాతావరణంలోనూ ఒకవైపు మంచువర్షం పడుతున్నా లెక్కచేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా దావోస్ రోడ్లపై నడుచుకుంటూ సమావేశాలకు హాజరై ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో శెభాష్ అన్పించుకున్నారు. గురువారం తమ పుట్టిన రోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన చదివిన చదువు, ప్రపంచ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో డబ్ల్యుఈఎఫ్ వేదికగా వివిధ రంగాలపై నిర్వహించిన సమావేశాల్లో అలవోకగా తన మనోగతాన్ని వెల్లడించారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటు కున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే వారిని సీఎం చేతులమీదు గా సత్కరించారు. తాము కలసిన పారిశ్రామికవేత్తలం దరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్నిచాటారు. తాను ఎక్కడఉన్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేష్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు.దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధంచేసు కొని వెళ్లారు. ఎటువంటి ఆడంబరాలకు తావీయ కుండా డబ్ల్యుఈఎఫ్ వేదికగా ఏపీ బ్రాండ్ కోసం లోకేష్ చేసిన కృషి కార్యరూపం దాల్చి త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తనున్నాయి.

## సమాజ నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర

**- మంత్రి లోకేష్ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): కుటుంబాలు, సమాజం, దేశ నిర్మాణంలో మహిళలదే కీలకపాత్ర అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి. వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతంగా రాణిస్తారు.

రాష్ట్రంలో బాలికల హక్కులు పరిరక్షిస్తూ, విద్య, ఉపాధి, ఆరోగ్య భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. బాలికల పట్ల వివక్షను అందరూ విడనాడాలి. వారికి స్వేచ్ఛనివ్వాలి. అందరం కలిసికట్టుగా లింగ అసమానతలను పూర్తిగా రూపుమాపుదామని పిలుపు ఇస్తూ, జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డలకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిటాల ఆశయసాధనకు కృషిచేద్దాం

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్థంతి సందర్భంగా ఆ ప్రజా నాయకుడికి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. పేద ప్రజల పక్షాన నిలిచి, నిరంతరం వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని మంత్రి లోకేష్ కొయాడారు.. సాహసమే ఊపిరిగా పరిటాల చేసిన పోరాటాలు ఎప్పటికీ మరువలేం.

అరాచక శక్తులతో పోరాడి ప్రజల గుండెల్లో అస్తమించని రవిగా కొలువుదీరారు. ఆయన ఆశయ సాధన కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు



- అయితే బడిపిల్లలతో ఇలాంటి కార్యక్రమాలు చేయించవద్దని స్పష్టీకరణ
- పిల్లల సమయం చాలా విలువైనదని హితవు
- విద్యకు, బాలల సంపూర్ణ వికాసానికి మాత్రమే కేటాయించాలని ఉద్బోధ

అమరావతి (చైతన్యరథం): పాఠశాలల్లో పిల్లల విలువైన సమయాన్ని పాఠ్యాంశాలు నేర్చుకు నేందుకే కేటాయించాలని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్బోధించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జడ్‌పీ పాఠశాలలో చిన్న పిల్లలు తనకు హృదయ పూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఘటనపై మంత్రి లోకేష్ స్పందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే, పిల్లలను అలాంటి ప్రదర్శనలకు దూరంగా ఉంచాలని పాఠశాల యాజమాన్యాన్ని స్పష్టంగా కోరారు. పాఠశాలలో పిల్లల సమయం చాలా విలువైనది. వారి అభ్యాసం, వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్య, పాఠ్యేతర అంశాల సాధనలకు విలువైన సమయాన్ని వెచ్చించాలి. పిల్లల విలువైన సమయాన్ని పాఠ్యాంశాలు నేర్చుకోడానికి, బాలల సంపూర్ణ వికాసానికి మాత్రమే కేటాయించాలని హితవు పలికారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటే తాను హర్షిస్తానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఫిబ్రవరి రెండోవారంలో అమరావతిలో నిర్మాణ పనులు ప్రారంభం

**- మంత్రి నారాయణ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో భవన నిర్మాణ టెండర్ల ప్రక్రియను జనవరి నెలాఖరులోపు పూర్తిచేసి ఫిబ్రవరి రెండోవారంలో పనులు ప్రారంభిస్తామని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మూడేళ్లలో ఈ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన ఇబ్బందులతో పనుల ప్రారంభం ఆలస్యమైందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో శుక్రవారం పర్యటించిన మంత్రి.. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు మొత్తం 40



పనులకు టెండర్లు పిలిచా మని తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచంలోని టాప్-5 నగరాల్లో ఒకటిగా అద్భుతంగా రూపొందించాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ ఫోస్టర్ చేత చేయించాం. అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం 2019కు ముందే మొత్తం 4053 అపార్ట్‌మెంట్ల పనులు ప్రారంభించాం. టీడీపీ, చంద్రబాబుపై కక్షతో గత ప్రభుత్వం అమరావతిలో నిర్మాణాలను అర్ధంతరంగా ఆపేసింది. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి.. సమా వేశాలు జరగని రోజుల్లో టూరిజం స్పాట్‌గా మార్చాలని డిజైన్లు రూపొందించాం. రాష్ట్ర స్థాయి కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా 5 అడ్మిని స్ట్రేటివ్ టవర్లు డిజైన్ చేశాం. విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అండర్ గ్రౌండ్లో ఉండేలా డిజైన్ రూపొందించామని మంత్రి నారాయణ తెలిపారు.

చైతన్యరథం

# జగన్‌కు జైల్‌మేట్ భారీ షాక్

- వైసీపీకి విజయసాయి రెడ్డి గుడ్‌బై
- నేడు రాజ్యసభ పదవికి కూడా రాజీనామా
- మరో మూడేళ్ల పదవీ కాలం
- అదే దారిలో అయోధ్యరామిరెడ్డి?
- కేసుల భయమే కారణమా?
- పార్టీలో పెను ప్రకంపనలు
- భవిష్యత్‌పై నేతల్లో ఆందోళన



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డికి, వైసీపీకి ఇక రాజకీయ భవిష్యత్తు లేదని ఆ పార్టీ నేతలకు అర్థమైందా? ఇక జగన్ రెడ్డి పార్టీ మూసేసే పరిస్థితి వచ్చిందా? వైసీపీ మునుగుతున్న నావ అనే విషయం ఆ పార్టీలో పెద్దనాయకులకు స్పష్టంగానే తెలిసొచ్చిందా? వైసీపీలో జగన్ తరువాత స్థానంలో ఉన్న విజయసాయి రెడ్డి..ఇక సెలవంటూ ప్రకటించడం చూస్తుంటే ఇవన్నీ నిజమనే అనుకోవాల్సి వస్తోంది. పార్టీ మూలస్తంభం. జగన్ గుట్టుమట్లన్నీ తెలిసిన వ్యక్తి విజయసాయి వేరేదారి చూసుకుంటే తమ పరిస్థితి ఏమిటని ఆ పార్టీ నేతల్లో గుబులు మొదలయింది.

ఇటీవలి కాలంలో రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్‌బై చెప్పారు. అన్నిటినీ మించి తాజాగా జగన్ రెడ్డి పార్టీకి అతి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో ఏ-2గా ఉన్న జైలు మేటు, నమ్మిన బంటు, ఆయన తరపున ఢిల్లీలో లాబీయింగ్ చేసే విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ప్రకటించి ఆ పార్టీ అధినేతకు గట్టి షాక్ ఇచ్చారు.

వైసీపీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటులో ఆ పార్టీ నేత వేణుంబాక విజయసాయిరెడ్డి శుక్రవారం సాయంత్రం సంచలన ప్రకటన చేశారు. రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా రాజ్యసభ సభ్యత్వానికి శనివారం రాజీనామా చేయనున్నట్లుగా కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన వ్యక్తిగతమైనదని కూడా సాయిరెడ్డి పేర్కొన్నారు. ఇందులో ఏ ఒక్కరి ప్రమేయం గానీ, ప్రభావం గానీ లేదని కూడా ఆయన తెలిపారు. ఏ రాజకీయ పార్టీలో చేరను. వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడంలేదు. నా భవిష్యత్తు వ్యవసాయం. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చేయలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్లిన భారతికి సదా కృతజ్ఞుడిని. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నా. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమితాకు ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్‌కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన రాష్ట్ర ప్రజలు, మిత్రులు, సహచరులు, పార్టీ కార్యకర్తలకు.. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ పదవీకాలం 2028 జూన్ వరకు ఉంది. మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామా ప్రకటన చేయడం వైకాపాలో కలకలం రేపింది.

ఈ ప్రకటన వైసీపీ నేతలు, శ్రేణుల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.పార్టీఅధినేత జగన్మోహన్‌రెడ్డి విదేశాల్లో విహరిస్తున్న సమయంలో ఇలా చేయడం అంటే... ఏదో పెద్ద ప్రణాళికే ఉండి ఉంటుందని అనుమానిస్తున్నారు.

అయితే ఎందుకు ఇంత హఠాత్తుగా నిర్ణయం తీసుకున్నారన్నది మాత్రం విజయసాయిరెడ్డి చెప్పలేదు. కేసుల భయంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాకినాడ పోర్టు లావాదేవీల విషయంలో ఇటీవల ఈడీ పిలిచి ప్రశ్నించింది. అరబిందో శరత్‌రెడ్డిని ముందు పెట్టి ఆయన అనేక ఆర్థిక పరమైన అవకతవకలు చేశారని వాటిపై అనేక విచారణలు జరుగుతున్నాయని చెబుతున్నారు. వాటన్నింటి నుంచి తప్పించుకోవడానికి రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామా చేస్తే ఆ సీటు కచ్చితంగా కూటమి ఖాతాలోకి పోతుంది. ఇది తెలిసికూడా ఆయన రాజీనామా చేస్తున్నారంటే.. అంతర్గతంగా ఏదో పెద్ద అలజడే జరుగుతోందన్న అభిప్రాయం వైసీపీ వర్గాల్లో వినిపిస్తోంది. రాజకీయంగా మౌనంగా ఉన్నా ఫర్వాలేదు కానీ.. సీటు కూడా వదులుకుని కూటమి ఖాతాలో పడేలా చేస్తున్నారని.. దీని వెనుక చాలా పెద్ద రాజకీయం నడుస్తోందని వైసీపీ నేతలు అనుకుంటున్నారు. ఒకవేళ విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారితే..జగన్ జీవితాంతం జైల్లో ఉండాల్సి వస్తుందని భయ పడుతున్నారు. జగన్ లండన్‌లో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి ఇచ్చిన ఈ షాక్ వెనుక ఏముందో మెల్లగా బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

నెంబర్ 2 విజయసాయిరెడ్డి వెళ్లిపోతున్నాడు అంటే, ఇక జగన్ రాజకీయ జీవితం చివరకు వచ్చేసినట్లే. విధ్వంసక, అరాచక, అసమర్థ పాలనతో ప్రజల తిరస్కరణకు గురైన జగన్‌రెడ్డి పార్టీని తిరిగి ప్రజలు ఆదరించే పరిస్థితి లేదనే తత్వం ఆ పార్టీ నేతలకు బాగానే బోధపడినట్లుంది.

ఇలా ఉంటే 2024 ఎన్నికల సమయంలో వైసీపీకి 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఇటీవలే పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య, మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు రాజీనామా చేశారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి కూడా రాజీనామా చేయనుండటంతో ఆ పార్టీ బలం 7కు పడిపోనుంది. ఇలా ఉంటే అయోధ్యరామిరెడ్డి కూడా రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి మరి!

### రాజీనామా సరే..ఆర్థిక నేరాల మాటేమిటి: పల్లా

అయితే రాజీనామా చేస్తే చేసిన పాపాలు పోతాయా అని విజయసాయిరెడ్డిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పందిస్తూ ఆర్థిక నేరగాళ్లు రాజకీయాల నుంచి తప్పుకోవడం మంచిదేనన్నారు. ఉత్తరాంధ్రను విజయసాయిరెడ్డి దోచు కున్నారు. విజయసాయిరెడ్డి ప్రకటన ఆ పార్టీ దివాళాతనానికి నిదర్శనం. ప్రజా సంక్షేమానికి పాటుపడలేనివాళ్లు రాజకీయాలకు స్వస్తి చెప్పడమే మంచిది. రాజీనామాతో ఆయన ఆర్థిక నేరాలు మాసిపోతాయనుకోవటం కరెక్టు కాదు. రాజకీయ నేతలకు ఇదొక గుణపాఠం కావాలన్నారు.



### చేసిన పాపాలన్నీ పోతాయా: సోమిరెడ్డి



విజయసాయిరెడ్డి చేయాల్సి పాపాలన్నీ చేసి రాజకీయాల నుంచి తప్పు కుంటానని ప్రకటించడం విచిత్రంగా ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. సేద్యం చేస్తానంటున్నావ్.. దోచేసిన నల్లడబ్బుతో చేస్తావా? జగన్‌తో కలిసి దోచుకున్న రూ.లక్ష కోట్ల ప్రజల సొత్తును బయటపెట్టాలి. విజయసాయిరెడ్డికి కేసుల భయం పట్టుకుంది. రాజీనామాల పరంపర విజయసాయిరెడ్డితో ఆగదని సోమిరెడ్డి జోస్యం చెప్పారు.

ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీ నుంచి బయటకు రావడంపై టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి దొక్కా మాణిక్యవరప్రసాద్ స్పందించారు. టీడీపీ, జనసేన పార్టీలు గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. వైసీపీ నాయకులు కూటమి పార్టీలోకి వెళ్లడానికి ఆసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు.

# హెచ్‌ఐవీ నియంత్రణలో మరో ముందడుగు

- సంచార వాహనాలతో కౌన్సెలింగ్, పరీక్షలు
- ప్రారంభించిన వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్
- వ్యాధితో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఏఆర్‌టీ చికిత్సతో జీవితాన్ని పొడిగించుకోవచ్చు
- వ్యాధిగ్రస్తులకు భరోసాగా రూ.4 వేల పెన్షన్
- ప్రజలలో అవగాహనకు ప్రభుత్వం చర్యలు
- స్వచ్ఛంద సేవా సంస్థలు భాగస్వాములు కావాలి



అమరావతి(చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రజలను పట్టి పీడిస్తున్న హెచ్‌ఐవి నియంత్రణకు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సొసైటీ (APSACS) మరో ముందడుగు వేసింది. హెచ్‌ఐవీ వైరస్ ద్వారా వ్యాపించే ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ, వైద్య పరీక్ష సౌకర్యాలను మారుమూల ప్రాంత ప్రజల ముంగిటికి తీసుకెళ్లేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (NACO) సహకారంతో ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్, టెస్టింగ్ (ICTC) సంచార వాహనాలు ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వ న్యాకో (NACO) సహకారంతో కొనుగోలు చేసిన 10 కొత్త సంచార ఐసీటీసీ వాహనాలను విజయవాడ సిద్ధార్థ వైద్యకళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే వివిధ స్థాయిల్లోని వైద్యకేంద్రాలలో అందుబాటులో ఉన్న 16 ఐసీటీసీ వాహనాల ద్వారా హెచ్‌ఐవీ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దన్నారు. మారుమూల ప్రాంతాల్లో వారికి కూడా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేం దుకు ప్రభుత్వం మొబైల్ ఐసీటీసీ వాహనాలను అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. పూర్తి కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ వాహనాల్లో వ్యాధి నిర్ధారణ కోసం మూడు వేర్వేరు కిట్లతో హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపా రు. సాధారణ వైద్యసేవలు అందుకునేందుకు వీలులేని మారుమూల ప్రాంతాల ప్రజలతో పాటు హెచ్‌ఐవీతో ప్రమాద స్థితిలో ఉన్న వారికి, జైళ్లలోని ఖైదీలు, ఇతర వర్గాలకు ఈ మొబైల్ ఐసీటీసీ వాహనాల ద్వారా కౌన్సెలింగ్‌తో పాటు పరీక్షలు చేస్తారని వివరించారు. ఈ మొబైల్ కేంద్రాలలో డిఫరెన్షియల్ హెచ్‌ఐవీ స్క్రీనింగ్/పరీక్ష, కౌన్సెలింగ్, ఇం డెక్స్ పరీక్ష, సామాజిక, లైంగిక నెట్‌వర్క్ మ్యాపింగ్, పరీక్ష, స్క్రీనింగ్ సైట్‌లలో గుర్తిం చబడిన పెండింగ్ హెచ్‌ఐవీ రియాక్టివ్ కేసుల హెచ్‌ఐవీ నిర్ధారణతో పాటు హెచ్‌ఐవీ, ఎస్‌టీఐ చికిత్స సేవలు, ఏఆర్‌టీ ప్రకారం మాత్రల పంపిణీ వంటి సేవలు అందించను న్నట్లు చెప్పారు. ఈ వాహనాల్లో ఒక కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్, డ్రైవర్, అటెండెంట్లు సేవలు అందిస్తారని వెల్లడించారు. వీటి నిర్వహణకయ్యే వార్షిక వ్యయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. న్యాకో గ్లోబల్ ఫండ్ ఫర్ ఎయిడ్స్, టీబీ, మలేరియా కింద ఏపీశాక్స్ రాష్ట్ర వైద్యసేవలు,మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (APMSI DC)ద్వారా ఒక్కో వాహనం రూ.30.6 లక్షల వంతున మొత్తం 10 వాహనాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఆరు నెలల పాటు ఉచితంగా మందులు, వైద్య చికిత్స అందుకున్న వారికి ప్రభుత్వం నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తుందని తెలిపారు. వారి వివరాలు ఏపీశాక్స్‌కు ఆటోమేటిక్‌గా అప్‌లోడ్ అవుతాయని, దాని ఆధారంగా ప్రభుత్వం వారికి పెన్షన్ అందచేస్తుందని చెప్పారు. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్ర మ వివరాల తాజా సమాచారం ప్రకారం దేశంలోని మొత్తం 25 లక్షలకు పైగా హెచ్‌ఐవీ కేసులు ఉండగా అందులో 2.22 లక్షల కేసులు మన రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్ర తర్వాత అత్యధిక కేసులు కలిగి ఉందన్నారు. అయితే హెచ్‌ఐవీ నియంత్రణలో రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని..1998 నాటితో పోలిస్తే 2.4 శాతం మేర ఉన్న కేసులు క్రమంగా తగ్గించుకుంటూ ప్రస్తుతం వ్యాప్తి రేటు 0.62శాతానికి నియంత్రించ గల్గినట్లు చెప్పారు. హెచ్‌ఐవీ నియంత్రణలో ఏపీశాక్స్ మరింత చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి సూచిం చారు. హెచ్‌ఐవీ నియంత్రణకు సంబంధించి ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నా రు. వ్యాధి సంక్రమించినంత మాత్రాన నిరాశపడాల్సి న అవసరం లేదని, ఏఆర్‌టీ సెంటర్లలో మందులు తీసుకుంటూ జీవితాన్ని పొడిగించుకోవచ్చని తెలిపారు. సంక్రమిత (CD) వ్యాధుల నుంచి మాత్రమే కాక అసంక్రమిత(NCD) వ్యాధుల నుంచి కూడా ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ప్రభుత్వ కృషిలో స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జీవన విధానంలో కొద్దిపాటి మార్పులు చేసుకోవటం ద్వారా రక్తపోటు, మధుమేహం బారిన పడకుండా రక్షణ పొందాలని సూచించారు. ఆర్థిక వనరుల లోటు ఉన్నా ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్య ఆరోగ్య రంగం బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఏటా 70వేల మంది క్యాన్సర్ బారిన పడగా 40వేల మంది చనిపోతున్నారని దీనికి కారణం అవగాహన లోపమేనని తెలిపారు. 6 నెలల నుంచి 18 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ప్రభుత్వం 40రకాల వైద్య పరీక్షలను నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్ర మంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఏపీ శాక్స్ పీడీ ఎ.సిరి, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఐటీ..నేడు పునరుత్పాదక విద్యుత్

- ◆ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం
- ◆ ఆయన కృషి వల్లే ఐటీ రంగం అభివృద్ధి
- ◆ రాబోయే రోజుల్లో క్లీన్ ఎనర్జీదే కీలకపాత్ర
- ◆ 500 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు
- ◆ యువత పారిశ్రామికవేత్తలుగా మారాలి
- ◆ పనికిరాని భూముల్లో సోలార్, విండ్ ఎనర్జీ
- ◆ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





విజయవాడ(చైతన్యరథం): ప్రపంచపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకుని అభివృ ద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేత అవసరమని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. విజయవాడ వీఆర్ సిద్ధార్థ ఇం జనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాం క్లేవ్ -2025లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజనరీ లీడర్, ముఖ్య మంత్రి చంద్రబాబు దార్శనికతతో ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగం ఎంతో అభివృ ద్ధి చెందిందని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు చెందిన ఎంతోమంది ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఐటీ రంగంలో నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో అప్పుడప్పుడూ వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు గ్రామీణ యువత కూడా ఐటీ రంగంలో కుటుంబానికో ఉద్యోగం సాధించాలని రెండు దశాబ్ధా లకు ముందే చంద్రబాబు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ముందు చూపుతో ఆయన చెప్పిన మాటలను కొందరు... వ్యవసాయం దండగ అంటూ వక్రీక రించి ప్రజల ను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేశారు..గతంలో ఏ విధంగా ఐటీ ప్రాధాన్యతను గుర్తించి అభివృద్ధి చేశారో ఇప్పుడు పునరుత్పాదక విద్యుత్ ప్రాధాన్యతను గుర్తించి అదే విధంగా అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తి పెరిగితే రాష్ట్ర ఆదాయం పెరగడంతో పాటు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా కాలుష్య రహిత రాష్ట్రంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుంచి ఉత్తమ పరిశోధనలతో అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా యువత మారాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**పర్యావరణానికి చేటు చేయకుండా...**

రాబోయే రోజుల్లో క్లీన్ ఎనర్జీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ప్రతి ఏటా 6 నుంచి 7 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని దానికి తగిన విధంగా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. థర్మల్ పవర్ వల్ల కాలుష్యం పెరగడంతో పాటు స్థానికులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుదుత్పత్తిపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు కార్యచరణకు సంబంధించి ప్రధాని పాల్గొన్న ఒక సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు తాను కూడా పాల్గొన్నానని చెప్పారు. 8 రాష్ట్రాల ముఖ్య మంత్రులు పాల్గొన్న ఆ సమావేశంలో చంద్రబాబు ఒక్కరే పునరుత్పాదక విద్యుత్‌పై ప్రజంటేషన్ ఇచ్చారని, రెండు, మూడు దశాబ్ధాల ముందుచూపుతో ఆలోచించే ఆయన దార్శినికతకు అదే నిదర్శనమని కొనియాడారు. సమాజానికి ఉపయోగ పడేలా విద్యార్థు లు తమ పరిశోధనలు సాగించి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సిద్ధార్థ విద్యాసంస్థల సేవలు కేవలం విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాలకూ విస్తరించాలని కోరారు. సిద్ధార్థ అకాడ మీ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ కళాశాలల నిర్మాణం కోసం అవసరమైతే ప్రకా శం జిల్లాలో భూమి కేటాయింపు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చా రు. విద్యారంగ అభివృద్ధికి సిద్ధార్థ అకాడమీ, దాని అనుబంధ సంస్థలు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

**అనంతపురం, కర్నూలు కేంద్రంగా క్లీన్ ఎనర్జీ..**

శాఖాపరంగా ఏవైనా అవసరాలు ఉంటే తాను అందుబాటులో ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో 24 గంటలూ నాణ్యమైన క్లీన్ ఎనర్జీని రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ అందుబాటులోకి తేవడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అనం తపురం, కర్నూలు వంటి జిల్లాల్లో క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి రావడంతో పాటు వేలాది మందికి ఉపాధి కలుగుతుందని వెల్లడించారు. కుసుమ్ పథకంతో రైతులకు, సూర్యఘర్‌తో సామాన్య ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వ్యవసాయానికి పనికిరాని కొన్ని ప్రాంతాల్లోని భూముల్లో సోలార్, విండ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని..దీనివల్ల ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు వేలాది మందికి ఉపాధి లభిస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా రాబోయే దశాబ్ధకాలంలో 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంలో భాగంగా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు

**ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను పట్టించేలా..**

రాబోయే ఐదేళ్లలో పునరుత్పాదక విద్యుత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపిన మంత్రి ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్ డిపార్ట్‌మెంట్ ఇంజనీరింగ్ విద్యార్థులు తయారు చేసిన రోబో, ఎలక్ట్రిక్ సైకిల్, రోగులకు ఉపయోగపడే బెడ్ వంటి వివిధ ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రైతుల వ్యవసాయ మోటార్లకు దొంగల బెడదతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యుత్, పోలీసు శాఖల పరంగా దొంగతనాల నివారణకు తాము కొన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యుత్ మోటార్లలో కాప ర్, అల్యూమినియం కోసం అక్కడక్కడా పొలాల్లో వ్యవసాయ మోటార్ల దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని ఆపేందుకు ఉన్న అవకాశాలపై పరిశోధనలు చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనానికి ప్రయత్నించినప్పుడు అలా రం మోగడమో లేక... సమాచారం రైతులకు తెలిసే విధంగా ఏవైనా కొత్త ఆవిష్కరణ లకు ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సిద్ధార్థ అకాడమీ నిర్వాహ కులు మంత్రిని సత్కరించి గౌతమబుద్ధుడి బొమ్మను బహూకరించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ సలహాదారు షరీఫ్ అహ్మద్, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి.వెంకటేశ్వ రరావు, వైస్ ఛాన్సలర్ ఏవీ.రత్నప్రసాద్, కాంక్లేవ్ ఆర్గనైజర్ ఎం.సునీత, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రత్యేక కోర్టుకు మంత్రి నిమ్మల, టీడీపీ నేతలు

- ◆ వైసీపీ ప్రభుత్వంలో ఆశా వర్కర్లకు అండగా నిలిచినందుకు అక్రమ కేసు



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు శుక్రవారం మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు. 2019 ఆగస్టులో వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భంధించిన ఆశ వర్కర్లకు న్యాయపరంగా అండగా నిలిచిన అప్పటి ఎమ్మెల్యే రామానాయుడుతో పాటు పలువురు టీడీపీ నాయకుల పైన నాడు అక్రమ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో గత నాలుగు సంవత్సరాలుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. ఆనాడు తమ న్యాయమైన కోర్కెల సాధనకై తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఆశ వర్కర్లు వెళుతుండగా పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఎన్నడూ పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కని మహిళలు, గర్భిణులను సైతం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విడిచిపెట్టకుండా వారిని, కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేశారు. పోలీస్ స్టేషన్లో నిర్భందించిన ఆశ వర్కర్లైన మహిళలకు కనీసం భోజనం సదుపాయం, న్యాయ పరమైన సాయం అందించలేదు. ఆనాటి వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పై పోరాటం చేస్తున్న ఆనాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు ఆశా వర్కర్లకు అండగా నిలవడంతో నాటి అధికార పార్టీ ఒత్తిడితో పాలకొల్లు పోలీసులు అక్రమ కేసును బనాయించారు. ఈ నేపథ్యంలో మంత్రి రామానాయుడు కోర్టుకు హాజరు కావలసి వచ్చింది.

## చిన్నారి విషయాన్ని రాజకీయం చేయటం తగదు

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల స్పష్టీకరణ
- ఆసుపత్రిలో బాలికకు పరామర్శ
- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా, నగరి మండలం కావేటిపురం దళితవాడలో లైంగిక వేధింపులకు గురైన చిన్నారిని..తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం పరామర్శించారు. చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మానవీయ కోణంలో చూడాల్సిన చిన్నారి విషయాన్ని రాజకీయం చేయడం సబబు కాదని హితవు పలికారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. చిన్నారి విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటామని తెలిపారు. చిన్నారిపై అత్యాచారం జరిగిందా అనే విషయం వైద్య పరీక్షలు అనంతరమే వెల్లడవుతుందని స్పష్టం చేశారు.





## కడప రవాణా శాఖ కీచక అధికారిపై వేటు

- ◆ తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు
- ◆ కేంద్ర కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఆదేశాలు
- ◆ ఇటువంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- ◆ మహిళా ఉద్యోగికి మంత్రి మండిపల్లి పరామర్శ

చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా, నగరి మండలం కావేటిపురం దళితవాడలో లైంగిక వేధింపులకు గురైన చిన్నారిని..తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం పరామర్శించారు. చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మానవీయ కోణంలో చూడాల్సిన చిన్నారి విషయాన్ని రాజకీయం చేయడం సబబు కాదని హితవు పలికారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. చిన్నారి విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటామని తెలిపారు. చిన్నారిపై అత్యాచారం జరిగిందా అనే విషయం వైద్య పరీక్షలు అనంతరమే వెల్లడవుతుందని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# వైసీపీ నేతల భూకబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

- తప్పుడు డాక్యుమెంట్లు, ఆన్‌లైన్‌లో పేర్ల మార్పులు
- ప్రజావినతుల కార్యక్రమానికి వచ్చిన బాధితులు
- న్యాయం చేయాలని మంత్రి ఆనంకు వినతి



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం గత ప్రభుత్వం లో వైసీపీ నేతల భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిం చి భూ కబ్జాలు చేయటమే కాకుండా, ఆన్‌లైన్‌లో ఒకరి పేరుపై ఉన్న పొలాలను వైసీపీ నేతలు తమ పేరుపైకి మార్చుకున్న వైనంపై బాధితులు క్యూకట్టారు. మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, కురబ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అర్జీలు స్వీకరిం చారు.

– టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన ఒగ్గు గవాస్కర్ అండతో గానుగపెంట శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమ స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా తనపైనే తప్పుడు కేసులు పెట్టారని విజయవాడకు చెందిన రిటైర్డ్ టీచర్ పి.అరవింద ఫిర్యాదు చేశాడు. విచారించి అక్రమ కేసుల నుంచి తనను తొలగించి కబ్జా తన స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని కోరారు.

– మైదుకూరుకు చెందిన వైసీపీ నాయకుడు ఉపేంద్ర పట్టాభి సీతారామరాజు తమ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నా డని కడప జిల్లా కాశీనా యన మండలం కె.ఎన్. కొట్టాల గ్రామానికి చెందిన ఒరుసు కృష్ణకుమార్ ఫిర్యాదు చేశా డు. విచారణ జరిపించి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

– సున్నిపెంటకు చెందిన వైసీపీ నేత సయ్యద్ నూర్‌బాషా గత ప్రభుత్వంలో తమకు శ్రీశైలం దేవస్థానంలో షాపులను ఇప్పిస్తానని చెప్పి రూ.10 లక్షలు తీసుకుని మోసం చేశాడని నంద్యాల జిల్లా శ్రీశైలానికి చెందిన సగ్గిల రామయ్య ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తమకు డబ్బులు ఇప్పించేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

– తన అత్త తనకు రాసి ఇచ్చిన భూమిని గత ప్రభుత్వంలో తనకు తెలియకుండా జగనన్న కాలనీ పేరుతో తీసుకుని అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై ప్రభుత్వం నుంచి రూ.50 లక్షలు కొట్టేశారని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలానికి చెందిన కొల్లి ఆనంద్‌బాబు ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన పరిహారం ఇప్పించాలని విన్నవించారు.

– కర్నాటక బోర్డర్‌లో ఉన్న తమ గ్రామం అభివృద్ధికి దూరంగా ఉందని.. గ్రామంలో మౌలికవసతులైన రోడ్లు, డ్రైన్లు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని కర్నూలు జిల్లా హొళగుంద మండలం ఎండీహళ్లి గ్రామ సర్పంచ్ జి.సుధాకర్ విన్నవించారు. తమ గ్రామానికి నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతిపత్రం అందజేశారు.

– రంగయ్య అనే కానిస్టేబుల్ దొంగ డాక్యుమెంట్లతో స్థలాన్ని అమ్మి డబ్బులు కొట్టేశాడని నంద్యాల జిల్లా గడివేముల మండలానికి చెందిన పి.రామకృష్ణారావు ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తిరిగి డబ్బులు ఇప్పించాల్సిందిగా కోరారు.

– తమ గ్రామంలో 2014-2019 మధ్య అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్లు నిర్మించగా బిల్లులు ఇంకా 30 శాతం ఇంకా పెండింగ్ ఉన్నాయని తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం ముదిమూరు గ్రామానికి చెందిన బి.మునిశేఖర్‌రెడ్డి విన్నవించా రు. ఆ బిల్లులను ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

– రెవెన్యూ శాఖలో ఆర్‌ఐగా పనిచేస్తున్న తన భార్య తనకు దూరంగా ఉంటూ పిల్లలను చిత్రహింసలు పెడుతుందని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన రామవతు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చెంపలు, ఒంటిపై వాతలు పెట్టి హింసించిందని.. కన్న తల్లి, ప్రభుత్వ అధికారి అన్న విచక్షణ మరచి పిల్లాడిని హింసించిన తన భార్యపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తమ తాతల నుంచి సాగుచేసుకుంటూ 2021 వరకు ఆన్‌లైన్‌లో ఉన్న తమ భూమిని 2022లో తమ పేరు మార్చి వైసీపీ నాయకుడు లక్ష్మీనారాయణ గుప్తా పేరు ఎక్కించారని కర్నూలు జిల్లా పత్తికొండ మండలానికి చెందిన మేదర మేరి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.





# ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటరు

- ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా
- సచివాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం
- అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ



అమరావతి(చైతన్యరథం): ఓటుహక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవరి 25న శని వారం దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినో త్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఈ నెల 25న సచివాలయానికి సెలవు దినమైనందున ఒకరోజు ముందుగానే శు క్రవారం సచివాలయం మొదటి బ్లాకు వద్ద 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులతో సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్) ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఓటు.. దేశపౌరులుగా, ఓటరుగా ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో 80 శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదై రికార్డు సృష్టించడం జరిగిందని గుర్తు చేశారు. భారత ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహిస్తుందని, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతిఏటా జాతీయ ఓటర్ల దినో త్సవం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎక్కువసార్లు ఓటుహక్కు వినియో గించుకున్న సీనియర్ ఓటర్లను సత్కరించుకోవడం జరుగుతుందని తెలి పారు. ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే వారిని కూడా సత్కరించడం జరుగుతుందని చెప్పారు. అంతకుముందు ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటువేస్తామని సచివాలయ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సాధారణ పరిపాలన శాఖ డీఎస్(జనరల్) కాశీకుమార్, సచివాలయ ముఖ్య భద్రతాధికారి మల్లిఖార్జున, సచివా లయ సాధారణ పరిపాలన శాఖకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో సజీవుడు పరిటాల

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాళి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ధంతి

మంగళగిరి(చైతన్యరథం): పరిటాల రవీంద్ర తుదిశ్వాస వరకూ పేద ప్రజల కోసం పోరాడిన ధీరుడు పరిటాల రవి అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. ఆయన అస్తమించి రెండు దశాబ్దాలైనా నేటికీ ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని ప్రశంసించారు. పరిటాల రవీ 20వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీని సమర్థవంతంగా నడిపించి అటు ప్రజలకు, ఇటు టీడీపీ శ్రేణులకు అండగా నిలబడి చిరస్థాయిగా నిలి చిపోయారన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు సన్నిహితుడిగా, ముఖ్యుడిగా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గుర్తు చేశారు. పరిటాల కుటుంబం పార్టీకి అంకితమై ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనాయకుడు నారా లోకేశ్‌తో కలిసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. పరిటాల మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని భావోద్వేగం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకురాలు నన్నపనేని రాజకుమారి, సీనియర్ నాయకులు ఎ.వి.రమణ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, బొద్దులూరి వెంకటేశ్వరరావు, పర్చూ రి కృష్ణ, హసన్‌బాషా, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీ కేశినేనిని కలిసిన ఎయిమ్స్ డైరెక్టర్



విజయవాడ(చైతన్యరథం): మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ మాధబానంద్‌కర్ శు క్రవారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో కేశినేనికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఇద్దరూ ఎయిమ్స్ అభివృద్ధి పనులపై కాసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిని స్ట్రేషన్) కల్నల్ శశికాంత్ తుమ్మ పాల్గొన్నారు.



# బాలికల అభ్యున్నతి దేశాభివృద్ధికి సంకేతం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అద్భుత పథకాలు
- కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, (చైతన్యరథం) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం ఎన్నో అద్భుత పథకాలను ప్రవేశ పెడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ, పశుసంవర్ధక సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖా మంత్రి వర్యులు, అభివృద్ధి ప్రదాత కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరు ప్రభుత్వాలు బాలికల జీవితాల్లో వెలుగులు నింపడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బాలికలకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధికే తొలి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

ఎస్ కోట, (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గంలో శుక్రవారం పలు గ్రామాల్లో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొదటి లక్ష్యం గ్రామాల అభివృద్ధిపైనేనని తెలిపారు. ఎల్. కోట మండలం నర్సంపేట గ్రామంలో నర్సంపేట గ్రామం నుంచి కొంపల్లి గ్రామానికి 50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వేపాడ మండలం కరకవలస గ్రామంలో కరకవలస నుంచి మారిక వరకు రోడ్డు నిర్మాణానికి 7 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసినట్లు ఆమె తెలిపారు. ఎస్.కోట మండలం పుణ్యగిరి నుంచి రేగ పుణ్యగిరి వరకు గల రోడ్డు నిర్మాణం కోసం 4 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామన్నారు, కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో 12లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని మరియు 40 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించామన్నారు. ఎల్.కోట మండలం రెల్లి గైరమ్మపేటలో వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తవలస లో 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జడ్పీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), ఎమ్మెల్సీ రఘు రాజు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాం ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విచారణకు జగన్ డుమ్మా

- కోడి కత్తి కేసు విచారణ మరోసారి వాయిదా

విశాఖపట్నం, (చైతన్యరథం) : కోడి కత్తి కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. విశాఖపట్నంలోని ఎన్ఐఏ కోర్టుకు నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ తన న్యాయవాది అబ్దుల్ సలీంతో కలిసి హాజరయ్యాడు. ఫిర్యాదుదారుగా ఉన్న మాజీ సీఎం జగన్ కోర్టుకు రాకపోవడంతో విచారణ వచ్చే నెల 21కి వాయిదా పడినట్లు న్యాయవాది సలీం తెలిపారు. సాక్ష్యం చెప్పేందుకు మూడేళ్లుగా జగన్ కోర్టుకు హాజరుకాకపోవడంతో కేసు ముందుకు కదలడం లేదని విశాఖ దళిత సంఘం (విదసం) ఆక్షేపించింది. కోర్టు వాయిదాకు గైర్హాజయ్యేవారిని కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నట్లుగా పరిగణించాలని కోరింది.





# పార్చ్మెంట్ కాఫీ 350కి పెంచం

- కాఫీ కొనుగోలుపైనే దృష్టిసారించండి
- త్వరలో ప్రమోషన్స్ ఇస్తాం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాఖపట్టణం, (చైతన్యరథం) : ముంచంగిపుట్టు మండలంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ముందుగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు టీడీపీ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జీసీసీ గ్యాస్ గోడౌన్ తనిఖీ చేసారు.సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఉండగా గ్యాస్ ఇంచార్జి ఎవరు అని అడగ్గా గ్యాస్ ఇంచార్జి సారె కొండబాబు గత రెండు సంవత్సరాల నుండి విధులకు రావటం లేదని అప్పుడప్పుడు వచ్చి కనిపిస్తూన్నారని జీసీసీ సిబ్బంది సమాధానం చెప్పగా అధికారులపై జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు.అనంతరం జీసీసీ గోడౌన్ లను తనిఖీ చేసి రికార్డులను తనిఖీ చేశారు. ఎంసీ బాల్యూ గ్యాస్ ఇంచార్జి కొండబాబు హాజరు పట్టిక చూసి సంతకాలు లేకపోవటంతో సిబ్బందిపై జీసీసీ చైర్మన్ అసహన వ్యక్తం చేసారు. అనంతరం విలేకరులతో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధులు సక్రమంగా నిర్వహించాలని లేకపోతే సాహించేది లేదని కాఫీ కొనుగోలుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. 15వందల నుండి 2000 వేలు మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పార్చిమెంట్ 350 రూపాయలు, చెర్రీ 200రూపాయలు, రోబాస్ట చెర్రీ కాఫీ 130 రూపాయలని జీసీసీ సిబ్బందికి ఇచ్చిన టార్గెను పూర్తి చేయాలనీ గత నెల పరచిమెంట్ 320 రూపాయల చొప్పున కొనుగోలు చేసి ఉన్నారని అటువంటి కాఫి రైతులకు బోనస్ రూపంలో 30రూపాయలు చెల్లిస్తామన్నారు. అలాగే జీసీసీ లో పని చేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి అడహక్ పద్దతిలో ప్రమోషన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. జీసీసీ చైర్మన్ వెంట మండల అధ్యక్షులు కిల్లో బాలరాం, ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అడికతీయ తిరుపతి రావు,దారెలా సర్పంచ్ పాండురంగ స్వామి, వంభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, కిలాగడ సర్పంచ్ శివ శంకర్, రంగభయాల సర్పంచ్ ధన్య, జోలాపుట్ మాజీ సర్పంచ్ రామస్వామి, టీడీపీ సీనియర్ నాయకులు కిరసాని లైకోన్ మాజీ సర్పంచ్ త్రినాద్, మండల ఉపాధ్యక్షులు సామాల బాబూజీ,యూనిట్ ఇంచార్జి మజ్జి చిన్నిబాబు, బాలన్న,టీడీపీ నాయకులు మాణిక్యం, ప్రభాకర్, గోపాలం,మండి కిషోర్, కిల్లో లైకోన్, రామారావు, యూనిట్ ఇంచార్జి భీమన్న, బూత్ ఇంచార్జి సూర్య, ఆనంద్, త్రినాద్, మురళి, బుక్క జగదీష్, తిరుపతి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.




## పర్యాటకుల వసతుల కల్పనలో

# ప్రపంచస్థాయి ప్రమాణాలు పాటించాలి

- తీరంలో కొత్తగా బీచ్‌లు అభివృద్ధి చేయాలి
- కంబాలకొండ, గంభీరం, తాటిపూడి రిజర్వాయర్లలో బోటింగ్
- జూపార్కుకు అదనపు హంగులు అవసరం
- ఏపీటీడీసీ వీసీ అండ్ ఎండీ ఆమ్రపాలి

విశాఖపట్నం, (చైతన్యరథం): పర్యాటక రంగంలో మోడల్ సిటీగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దాలని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ వైస్ చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి సూచించారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టులు, ప్రణాళికలు, మౌలిక వసతుల ఏర్పాటు, భవిష్యత్తు కార్యాచరణ వంటి అంశాలపై ఆమె వీఎంఆర్‌డీఏ, పర్యాటకం, జీవీఎంసీ, జీసీసీ, విశాఖ పోర్టు, అటవీ శాఖ, హెూటళ్ల యజమానులు, టూరిజం కౌన్సిల్ జిల్లా అధికారులతో గురువారం సమీక్షించారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో ఆమ్రపాలి మాట్లాడుతూ, పర్యాటకులకు వసతులు కల్పించే విషయంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలన్నారు. టెంపుల్ టూరిజం, అడ్వంచర్ టూరిజం, ఎకో టూరిజం, వైల్డ్ లైఫ్ టూరిజం, మెడికల్ టూరిజం, క్రూయిజ్ టూరిజం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. క్రూయిజ్ టూరిజానికి అవసరమైన టెర్మినల్‌ను విశాఖపట్నం పోర్టు నిర్మించినందున దానికి తగిన వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. విశాఖ నుంచి భోగాపురం వరకు సువిశాలమైన సముద్రతీరం ఉన్న నేపథ్యంలో కొత్త బీచ్‌లను అభివృద్ధి చేయాలన్నారు. కంబాలకొండ, గంభీరం, తాటిపూడి రిజర్వాయర్లలో బోటింగ్ అవకాశాలు పరిశీలించాలన్నారు. జూ పార్కుకు అదనపు హంగులు అవసరమని అభిప్రాయపడ్డారు. కొత్త ప్రణాళికలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. వాటికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు పంపాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు వస్తే ఎక్కువ రోజులు నగరంలో ఉండేలా పర్యాటక అభివృద్ధి జరగాలన్నారు. పర్యాటక ప్రాంతాల్లో అందుబాటులో ఉండేలా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. భద్రతా ప్రమాణాలు కూడా చాలా ముఖ్యమన్నారు.

### పీపీపీ విధానంలో వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులు

ఈ సమావేశంలో పాల్గొన్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులను వివరించారు. కైలాసగిరిపై నేచర్ కాటేజీలు, బీచ్ వ్యూ కేఫ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫైవ్ స్టార్ వసతులతో కన్వెన్షన్ సెంటర్, రుషికొండలో హేబిటేషన్ సెంటర్, మధురవాడలో అర్బన్ ఎంటర్‌టెయిన్‌మెంట్ జోన్, మెడికల్ టూరిజంలో భాగంగా అనకాపల్లిలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటుకు కూడా ప్రణాళికలు ఉన్నాయన్నారు. జీసీసీ ఎండీ కల్పనకుమారి మాట్లాడుతూ అరకు కాఫీగా ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువచ్చామని, కాఫీ తోటల్లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. జూ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని క్యూరేటర్ మంగమ్మ చెప్పారు. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, జ్ఞానవేణి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్-2

కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమండ్రి, ఏలూరు

చైతన్యరథం

# పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

- మంత్రి వాసంశెట్టి సుభాష్
- బాలికల జాతీయ దినోత్సవ సందర్భంగా
- పేద విద్యార్థినికి ఆర్థికసాయం



రామచంద్రపురం, (చైతన్యరథం): రామచంద్రపురం మండలం గొల్ల చెరువు గ్రామ నివాసిని సూరముడి రిషిత చదువుకు ఆమె తండ్రి పిన్నిల సహాయ సహకారాలు అందించకపోవడంతో ఆ అమ్మాయి చదువుకు దూరం అవుతుందని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి వెంటనే స్పందించి ఆ విద్యార్థిని కి చదువుకయ్యు ఖర్చులను నేను చూసుకుంటానని వెంటనే విద్యార్థిని వివిఎస్ఎం కాలేజీలో హాస్టల్ లో చేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తక్షణ సాయం కింద 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

**పేద విద్యార్థికి వారి కష్టసుఖాల్లో తోడుంటా..**

**మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం మండలం ద్రాక్షారామంటౌన్ లో నివాస ఉంటున్న అల్లం రాజేష్ కుమారుడు అల్లం ప్రియదర్శిన్ కార్తీక్ కిక్ బాక్సింగ్ నేషనల్ సెలెక్ట్ అవటం జరిగింది. వీరి అధ్యయంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రిగా దృష్టికి తీసుకురావడంతో మంత్రిగారు స్పందించి క్రీడలలో కృషి పట్టుదల ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి వారిని ఉన్నత స్థితికి తీసుకురావాలి అనేది తన కోరికని వారి ఎదుగుదల కోసం నా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని నేషనల్ లో గోల్డ్ మెడల్స్ సాధించాలని ఆ విద్యార్థికి 25,000రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

**రాజమహేంద్రవరం విమానాశ్రయంలో ..**

# కూలిన నిర్మాణంలోని టెర్మినల్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న టెర్మినల్ కొంత భాగం కూలింది. విమానాశ్రయంలో ప్రస్తుతం ఉన్న టెర్మినల్‌ను ఆనుకుని మరో కొత్త టెర్మినల్ నిర్మిస్తున్నారు. నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటుచేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది.

రాజమహేంద్రవరం విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్ట్రెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈక్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని వెల్లడించారు.

**మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరా**

ఇదిలావుండగా రాజమహేంద్రవరం విమానాశ్రయంలో టెర్మినల్ కూలిన ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరా తీశారు. కేంద్రం తరపున రామ్మోహన్‌నాయుడు దావోస్ పర్యటనలో ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ, పౌర విమానయాన అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి.. ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

కాగా.. రూ.200 కోట్ల వ్యయంతో గత డిసెంబర్ నుంచి ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు నాటికి నూతన టెర్మినల్ భవనాలను పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే శుక్రవాకం నూతన టెర్మినల్ భవనం నిర్మాణం వద్ద కార్మికులు పనిచేస్తున్న సమయంలో స్టీల్ స్ట్రక్చర్‌కు సంబంధించి ఒక భాగం కిందపడిపోయింది. ఈ ఘటనలో గాయపడిన కార్మికుడిని రాజమండ్రిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు కూడా ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. స్ట్రక్చర్ కూలిపోడానికి కారణాలపై, గాయాలపాలైన వారి పరిస్థితి ఏంటి అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గీత కార్మికుల హామీ నెరవేర్చిన ప్రభుత్వం

కాకినాడ (చైతన్యరథం): గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం వాటా ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందులో భాగంగా బీసీ కులాల్లోని గీత కార్మికులకు రాష్ట్ర వ్యాప్తంగా 335 దుకాణాలు కేటాయించగా, ఉమ్మడి జిల్లా పరిధిలో 42 దుకాణాలు లభించనున్నాయి. కాకినాడ జిల్లాకు 16, తూర్పుగోదావరికి 13, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమకు 13 దుకాణాలు కేటాయించారు. బీసీల్లోని ఉప కులాలు అయిన శెట్టిబలిజ. గౌడ, ఈడిగ, ఏత, శ్రీశైన, గండ్ల, శిగిడి తదితరాలకు చెందిన వారికి వీటిని ఇవ్వనున్నారు. దీనిపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



గీత కార్మికుల్లో చాలామంది సామాన్య, మధ్య తరగతికి చెందినవారే. వీరు మద్యం దుకాణాల పూర్తి ఫీజును చెల్లించడం కష్టమే. ఈ నేపథ్యంలో ఫీజులో వీరికి రాయితీ ఇచ్చింది. అన్ రిజర్వ్‌డ్ దుకాణాలకు ఆయా ప్రాంతాల జనాభా బట్టి రూ.50 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు లైసెన్సు రుసుం చెల్లించాలి. గీత కార్మికులు ఇందులో సగం చెల్లిస్తే చాలు. 2026 సెప్టెంబరు 30 వరకు కాల పరిమితితో లైసెన్సు జారీ చేస్తారు.

**5 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

గీత కార్మికులకు కేటాయించిన దుకాణాలకు సంబంధించి వచ్చేనెల 5 నుంచి కలెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ మొదలవుతుంది. 6న వాటిని పరిశీలిస్తారు. 7న ఉదయం 11 గంటల నుంచి లాటరీ విధానంలో దుకాణాలు కేటాయిస్తారు.

**కూటమి ప్రభుత్వం ఘనత**

గతంలో గీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయించిన దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో ఆర్థిక భరోసా లభిస్తుంది.



# అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- ఎమ్మెల్యే ముప్పిడి వెల్లడి

కొవ్వూరు, (చైతన్యరథం): కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దీనికి సంబంధించి పకడ్బందీగా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రజలు, సహకరించాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు టౌన్‌లో సత్యవతి నగర్‌లోని మున్సిపాలిటీ వారి మెయిన్ పైప్ లైన్ పనికి శంకుస్థాపన చేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గాయపడిన చిన్నారికి సత్తిబాబురాజు ఆర్థిక సహాయం

కాకినాడ, (చైతన్యరథం): విద్యుత్తు 11 కేవీ తీగలు తగిలిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారి కేతా లాస్యమాధురి, ఆమె తల్లి రమావతిల ను రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని సత్తిబాబు రాజు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోరుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం నుంచి ఆర్థికంగా సహాయం అందేలా చూడడంతోపాటు గ్రామం నుంచి కూడా తమ తోడ్పాటునందిస్తామని వారికి భరోసానిచ్చారు. ఈసందర్భంగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. సత్తిబాబురాజుతో పాటు రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కేవీ, స్థానిక నాయకులు తోట నరసింహరావు, కాంద్రేగుల సత్యనారాయణ, కడలి అచ్యుతం, కడలి రామసత్యనారాయణ, బొంతు రెడ్డి, కాంద్రేగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ట్రావెల్ బస్సులో పొగలు

ఏలూరు, (చైతన్యరథం): ఒక ప్రైవేటు ట్రావెల్ బస్సు వెళ్తుండగా ఇంజన్ నుంచి అకస్మాత్తుగా పొగలు రావడంతో రోడ్డుపై వెళ్ళేవారు గుర్తించి డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. మార్నింగ్‌స్టార్ ప్రైవేటు ట్రావెల్ బస్సు రాజమండ్రి నుంచి బెంగళూరుకు స్లీపర్ కోచ్‌గా గురువారం రాత్రి వెళుతున్నది. మార్గమధ్యలో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్ద కొంత మంది ప్రయాణికులు ఎక్కారు. మొత్తం పది మంది ప్రయాణికులు మాత్రమే ఆ బస్సులో ఉన్నారు. ఏలూరు ఊరులో నుంచి వెళ్తుండగా రాత్రి 7.55 గంటలకు పాతబస్టాండ్ సిగ్నల్ వద్ద ఆ బస్సు వెనుక ఉన్న ఇంజన్‌లో నుంచి పొగలు వచ్చాయి. ద్విచక్ర వాహనదారులు గుర్తించి వెంటనే వాహనదారులు ఆ బస్సు ముందుకు వెళ్ళి బస్సును ఆపించారు. ఆ బస్సులో ఉన్న పది మంది ప్రయాణికులు వెంటనే కిందకు దిగారు. పొగలు, కొద్దిపాటి మంటలు ఇంజన్ నుంచి వస్తూనే ఉన్నాయి. ఫైర్ ఇంజన్ అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు. ఇంజన్‌లో షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ మంటలు, పొగలు వచ్చి ఉంటాయని గుర్తించారు. ఆ బస్సుకు అప్పటికప్పుడే తాత్కాలిక మరామత్తులు నిర్వహించి ఖాళీ బస్సును తీసుకువెళ్ళారు.

# స్వచ్ఛ గుడివాడ సాధనకు సహకరిస్తా

◆ఎమ్మెల్యే రాముకు తోడ్పాటునందిస్తా
◆గుడివాడలో విస్తృత పర్యటన
◆డంపింగ్ యార్డ్ పరిశీలన
◆పేరుకుపోయిన చెత్త తొలగింపునకు చర్యలు
◆మహిళల కోసం మోడరన్ పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తాం
◆స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాల్లో గుడివాడకు ప్రాధాన్యం
◆స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టీకరణ
◆స్వచ్ఛ గుడివాడ సాకారానికి ముందుకు వచ్చిన పట్టాభిరామ్‌కు ధన్యవాదాలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, (చైతన్యరథం) : సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వందశాతం ఇంటింటి చెత్త సేకరణ.... చెత్త నిలువ లేకుండా ప్రాసెసింగ్, పేరుకుపోయిన చెత్తను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శుక్రవారం గుడివాడ పట్టణంలో పర్యటించారు. పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మున్సిపల్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి పట్టాభిరామ్‌కు స్వాగతం పలికారు. ముందుగా గుడివాడ పట్టణంలో చెత్త సేకరణ విధానం, డంపింగ్ యార్డ్ విస్తీర్ణం, యార్డులో పేరుకుపోయిన చెత్త నిల్వల వివరాలను అధికారులు కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్‌కు వివరించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలో సమస్యల పరిష్కారం, పురపాలక సంఘానికి కావాల్సిన వనరులపై పట్టాభిరామ్‌కు ఎమ్మెల్యే రాము వినతి పత్రాన్ని అందచేశారు. ఎమ్మెల్యే వినతిపై కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఏలూరు రోడ్డులోని పురపాలక సంఘ డంపింగ్ యార్డ్‌ను ఎమ్మెల్యే రాము మరియు అధికారులతో కలిసి....పట్టాభిరామ్ పరిశీలించారు. యార్డులో లక్షన్నర టన్నులకుపైగా చెత్త పేరుకుపోఉందని అధికారులు తెలుపగా....స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సీనియర్ అధికారులతో మాట్లాడి... డంపింగ్ యార్డ్ లో చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ....ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాడిన, పట్టాభిరామ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ కావడం హర్షణీయమన్నారు. కార్పొరేషన్ చైర్మన్ అయిన నాటినుండి సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా.... స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. గుడివాడ అభివృద్ధికి సహకరించాలని అడిగిన వెంటనే గుడివాడ వచ్చి అనేక సమస్యలపై సలహాలు ఇవ్వడమే కాకుండా స్వచ్ఛ గుడివాడ సహకారానికి సహకారం ఇస్తానని చెప్పిన పట్టాభికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. పర్యటనలో భాగంగా పట్టాభిరామ్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము ఆహ్వానం మేరకు గుడివాడ పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. చెత్త మీద పన్నువేసిన చెత్త ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో 86 లక్షల చెత్త పేరుకుపోయిందని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అక్టోబర్ 2న స్వచ్ఛ దివస్ నాటికి పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఆ దిశగా ఇప్పటికే 50వేల టన్నుల చెత్తను తొలగించినట్లు ఆయన తెలియచేశారు. గుడివాడ డంపింగ్ యార్డులో లక్షన్నర టన్నుల మేర పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. ఇంటింటి చెత్త సేకరణకు క్లాప్ వాహనాలను తిరిగి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. త్వరలో ఎలక్ట్రిక్ వాహనాలను కూడా చెత్త సేకరణకు ప్రవేశపెడతామని ఆయన తెలియచేశారు. అంతేకాకుండా గుడివాడలో ప్రతిరోజు 61టన్నుల చెత్తను సేకరిస్తున్నట్లు గుర్తించామని.... రోజువారీ సేకరించే చెత్తను, నిల్వ చేయకుండా చెత్త నుండి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లకు తరలించేలా ఏర్పాట్లు చేస్తామని పట్టాభిరాం పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుడివాడ నగరాన్ని పూర్తిగా విస్మరించారనీ....గుడివాడకు పూర్వ ఖ్యాతినీ తెచ్చేందుకు కష్టపడుతున్న రాముకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. పురపాలక సంఘానికి కావలసిన పనిముట్లు, యంత్ర పరికరాలపై ఎమ్మెల్యే ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో గుడివాడ పురపాలక సంఘానికి ప్రాధాన్యతనీస్తానన్నారు. అమృత్ ఫేస్ 2లో భాగంగా గుడివాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి డీపీఆర్లు సిద్ధం చేశామని పట్టాభి వెల్లడించారు. గుడివాడలో మినీ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి, చెత్త నుండి సంపద సృష్టించే ప్రక్రియలను నిర్వహించడమే కాక చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు గుడివాడ పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో మహిళల కోసం పింక్ మోడ్రన్ టాయిలెట్స్‌ను కార్పొరేషన్ తరపున ఏర్పాటు చేస్తామని పట్టాభి తెలియచేశారు. స్వచ్ఛ గుడివాడ లక్ష్యాన్ని సాధించడంలో ఎమ్మెల్యే రాముకు తోడ్పాటునందిస్తామని ఎమ్మెల్యే రాముకు అందిస్తామని పట్టాభిరాం పునరుద్ఘటించారు. పట్టాభిరామ్ పర్యటనలో గుడివాడ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సీనియర్ ఫైనాన్స్ మేనేజర్ విజయ్ ప్రసాద్, మున్సిపల్ ఎంఈ వరప్రసాద్, టిపిఓ ఏసుబాబు, ఏవో నాయుడు,టీడీపీ నాయకులు పెద్దు శ్రీకాంత్, చేకూరు జగన్మోహన రావు,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనన్య సామాన్యుడు మాజీ మంత్రి పరిటాల

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళులు**



గొల్లపూడి, (చైతన్యరథం) : మాజీ మంత్రి, దివంగత టీడీపీ నేత పరిటా ల రవీంద్ర మహెూన్నతమైన నేత అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. పరిటాల రవి వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం గొల్లపూడి కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి రవి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో దేవినేని ఉమా మాట్లాడుతూ, పరిటాల రవి అనన్య సామాన్యమైన నేత అని, అయిన లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి పరిటాల రవి అని కొనియాడారు. పెనుకొండ, ధర్మవరం ప్రాంతంలో 1991 వరకు అరాచక శక్తులు రాజ్యమేలితే వీంద్ర అరాచక శక్తులకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి పెరిగిన పరిటాల రవీంద్ర.. ఎన్టీఆర్ పిలుపు మేరకు 1993లో తెదేపాలో చేరి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. కొద్దిరోజుల్లోనే అనంతపురం జిల్లాలోనే కీలక నాయకుడిగా మారిపోయారన్నారు. తెదేపాలో తిరుగులేని శక్తిగా అవతరించారన్నారు. కార్మికశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విరామం లేకుండా దావోస్‌లో అనేక మందితో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ప్రచారం చేస్తున్నారన్నారు. తాను చేయలేని పని చంద్రబాబు చేస్తున్నారన్న ఉక్రోషంతో జగన్, ఆయన బృందం బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. జగన్ బురద చల్లడం ఒక్కదానినే నమ్ముకోకుండా వాస్తవాలను గుర్తించే ప్రయత్నం చేస్తే మంచిదని హితవు పలికారు.



### ప్రజల కోసమే జీవించిన పరిటాల:ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఎన్టీఆర్ జిల్లా/నందిగామ (చైతన్యరథం) :నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవి వర్ధంతి సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాహసమే ఊపిరిగా పేద ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన నేత, టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారు. పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

### ఆటోనగర్‌లో ఘనంగా పరిటాల వర్ధంతి

విజయవాడ, (చైతన్యరథం) : విజయవాడ ఆటోనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో కీ.శే. పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర చిత్రపటానికి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్ వలీలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, చెన్నుపాటి గాంధీలు మాట్లాడుతూ పరిటాల రవి సేవలను మరువలేమని, కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు పరిటాల రవి తీసుకొచ్చారని, పేద వర్గాల వారికి ఎంతో కృషి చేసి వారికి అండగా నిలిచారని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నూతలపాటి నాగభూషణం, షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ పరిటాల రవి జిల్లాలోని ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి వారి కష్టాలను తీర్చే అన్నగా చెరగని ముద్ర వేసుకున్నారని, ఆయన ఆశయ సాధనాల కోసం ఈనాటి యువత పనిచేయాలని కోరారు.



# ఎయిమ్స్ అభివృద్ధి పనులపై చర్చ

◆ఎంపీ కేశినేని శివనాథ్‌తో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాధబానందకర్ భేటీ

విజయవాడ (చైతన్యరథం) : మంగళగిరి ఎయిమ్స్ పాలకమండలి సభ్యుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌ను మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్. డాక్టర్ మాధబానంద్‌కర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) కల్నల్ శశికాంత్ తుమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, (చైతన్యరథం) :కంకిపాడు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన నీలం రజిత గారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయబడిన 60,000/- రూపాయల చెక్కును పోరంకి పార్టీ కార్యాలయం నందు పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో మళ్లీ మంచి రోజులు

◆వైసీపీ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలన్నీ గాడిలోకి

◆పల్లెల్లో మళ్లీ మొదలైన అభివృద్ధి

◆ప్రజలు, రైతుల భాగస్వామ్యంతో పారదర్శకంగా పనులు

◆సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

◆తాటిపర్తిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



పొదలకూరు, (చైతన్యరథం): టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పశు ఆరోగ్య వైద్యశిబిరాలు ప్రారంభమయ్యాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మనుషులనే పట్టించుకునే దిక్కు లేదు, ఇక పశువులను ఏం పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మళ్లీ పాడి రైతులకు అండగా గోకులాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. పొదలకూరు మండలంలో 40 గోకులాలు మంజూరు చేశామన్నారు. ఒక్కో గోకులం విలువ రూ.2.30 లక్షలని, రైతు రూ.23 వేలు కడితే చాలని, మిగతాదంతా సబ్సిడీ ద్వారా సమకూరుతుందని వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 200కి పైగా గోకులాలు మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో జీవాలకే పరిమితమైన డీవార్మింగ్ మెడిసిన్ పంపిణీని ఇప్పుడు అన్ని పశువులకు వర్తింపజేస్తున్నామన్నారు. అన్నదాతలకు పంటలు పండించడం ఎంత ముఖ్యమో, పాడి పోషణ కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి రైతు కూడా సేద్యంతో పాటు పశువులను కూడా పోషించి పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయంలో బిందు తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీ కూడా తిరిగి ప్రారంభమయిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అక్రమాలు, అవినీతి తప్ప అభివృద్ధి ఊసే లేకుండా పోయిందన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అవరోధాలన్నిటిని అధిగమించి పాలన క్రమేణా గాడిన పడుతోందన్నారు. తాటిపర్తిలో శుక్రవారం రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డను ప్రారంభించుకున్నామన్నారు. త్వరలోనే మరో రూ.15 లక్షలతో పనులు చేపడుతున్నామన్నారు. ఆరోగ్య శ్రీ వర్తించని చికిత్సలను ప్రైవేటు ఆస్పత్రుల్లో చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.

దేవుడి దయతో సోమశిల, కండలేరు జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వాతావరణంలో అనూహ్య మార్పుల వల్ల పంట దిగుబడిపై కొంత ప్రభావం చూపే పరిస్థితి ఏర్పడిందన్నారు. తాటిపర్తి పరిధిలో మూడు కాలువల పూడికతీతకు రూ.15.50 లక్షలు మంజూరు చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.10 కోట్లతో 130కి పైగా పనులను రైతుల భాగస్వామ్యంతో చేయించామన్నారు. వైసీపీ హయాంలో రైతులకు కూడా తెలియకుండా ఆరు పనుల పేరుతో రూ.30 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ఆ పనులు చేసినట్లు రికార్డుల్లో మాత్రమే ఉందన్నారు.

క్షేత్రస్థాయిలో చూస్తే పనులు చేసిన ఊసే లేదన్నారు. కాలువల్లో పూడికతీయకుండానే బిల్లులు చేసుకోవడంతో అప్పట్లో 30 టీఎంసీలకు పైగా జలాలు వృథా అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు, అవినీతి, అక్రమాలకు ఇప్పుడు ఆస్కారమే లేదన్నారు. ప్రతి అంశంలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నామని సోమిరెడ్డి వెల్లడించారు. సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చుకోవడంలో రాష్ట్రంలోనే ముందుంటామన్నారు.

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో

# కదిలొచ్చిన ఇరిగేషన్ యంత్రాంగం..!

◆సత్యవోలు నుండి కొమ్మి చెరువుకు వెళ్లే కాలువ పూడిక తీత పనులు పూర్తి..!

◆గలగలమని పెన్నమ్మ పరుగులు,

◆నిండుకుండలా మారిన కొమ్మి చెరువు..!

కొండాపురం, (చైతన్యరథం): రైతన్నల పక్షపాతిగా కావలి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజకవర్గంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలన్న దృఢ సంకల్పంతో రైతుల కష్టం చెపితే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలోని సత్యవోలు నుండి కొమ్మి చెరువుకు వెళ్లే కాలువ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై జంగల్, పూడికతో నిండి పోయిందని దీంతో చెరువుకు నీరు రాక 11 వందల ఎకరాలు బీడు భూమిగా మిగిలిపోయిందని కొండాపురం మండలం కొమ్మి చెరువు నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి సురేష్, గ్రామస్థులు తెలియజేశారు. వెంటనే స్పందించిన కాకర్ల సురేష్, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి యుద్ధ పాతిపదికన కాలువ పూడిక తీత పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వెంటనే కదిలిన ఇరిగేషన్ శాఖ యంత్రాంగం జేసీబీల సహాయంతో రాత్రి పగళ్ళు పనిచేయించి కాలువ పూడిక తీత పనులు పూర్తి చేశారు. సోమశిల ఉత్తర కాలువ ద్వారా వస్తున్న సోమశిల జలాలు కుదుములదిన్నేపాడు వద్ద కటింగ్ పాయింట్ నుండి సత్తివోలుకు వస్తాయి. అక్కడనుండి 2.6 కిలోమీటర్ల కాలువ పనులు పూర్తి కావడంతో గలగల పెన్నమ్మ పరుగులు తీసి కొమ్మి చెరువుఒడిలోకి చేరింది. దీంతో చెరువు జలకళ సంతరించుకొని నిండుకుండలా మారింది. రైతన్నల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు కొండపనాయుడి సంస్మరణ

◆భారీగా తరలిరావాలని టీడీపీ శ్రేణులకు పిలుపు

కావలి, (చైతన్యరథం) : కావలి మాజీ శాసనసభ్యులు గొట్టిపాటి కొండప నాయుడు సంస్మరణ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించడానికి భారీగా ఏర్పాట్లు చేశారు. జలదంకి మండలం గట్టుపల్లిలో కొండప నాయుడు విగ్రహానికి ఉదయం 9 గంటలకు నివాళులు అర్పించి అనంతరం కావలిలోని ఆయన విగ్రహం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏరియా ఆసుపత్రి వద్దనున్న గొట్టిపాటి విగ్రహం వద్ద నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమం తో పాటు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు స్వగ్రామమైన గట్టుపల్లి చింతలపాలెంలో ఆయన ఘాట్ వద్ద నివాళులు అర్పించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. అక్కడే ఉన్న క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి కొండప నాయుడు అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని గొట్టిపాటి కొండపనాయుడు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పిలుపునిచ్చారు.



### నైపుణ్యానికి నజరానా

# సందానీ దంపతులకు గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

◆ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

ఉదయగిరి, కావలి, (చైతన్యరథం) : పట్టణంలోని దిలార్ బై వీధిలోని చక్క నగేష్ కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ఎస్కె సందని దంపతులను ఆహ్వానించడం ఉదయగిరి పట్టణానికే కాదు జిల్లాకే గర్వకారణం అని తెలియజేశారు. ఈ పరిశ్రమ 2000 సంవత్సరం నుంచి దంపతులు నిర్వహించి తమ చేతి పని ద్వారా అనేక రకాల పరికరాలను తయారుచేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందనలు పొందడం గర్వకారణమన్నారు. ఈ పరిశ్రమ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరుకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం నిర్వాహకులు షేక్ సంధానీ దంపతులను ఇతర ప్రముఖులను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం తమ పరిశ్రమ పరిశీలన విచ్చేసిన మాజీ జెడ్పీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్‌ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ బయన్న యాదవ్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ దద్దలూరు మాజీ ఎంపీపీ శ్రీకృతి రవీంద్రబాబు షేక్ సందానీ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి అభివృద్ధే మంత్రి మండిపల్లి లక్ష్యం

◆టీడీపీ నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి నియోజకవర్గంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఎన్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చౌకబారు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. శ్రీకాంత్ రెడ్డి 15 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కన్నా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రులతో, కేంద్ర మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమై రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో బోర్లు, మోటర్లు , పైపులైన్లు వేస్తున్నామన్నారు. శ్రీకాంత్ రెడ్డి కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ భూములు కేటాయించారు తప్ప ప్రైవేటు వ్యక్తుల భూములు కొనుగోలు చేసి కేటాయించింది లేదన్నారు. కేటాయించిన భూములను సంరక్షిస్తామని అభివృద్ధి కూడా చేసి చూపిస్తామన్నారు. నియోజకవర్గంలో గతంలో వైసీపీ నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అలాంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. నియోజకవర్గంలో నిజాయితీగా పాలన సాగిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రూ. 290 కోట్ల వ్యయంతో 28 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు త్వరలో టెండర్లు పిలవనున్నారన్నారు. అసంతృప్తి కాలువ నిర్మాణం చేపడతామన్నారు. వెలిగల్లు, నాగిరెడ్డి రిజర్వాయర్లకు ఎత్తిపోతలతో నీటిని నింపుతామన్నారు. అందులో భాగంగా ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు ఈ ఐదు సంవత్సరాలలో సాగునీరుతో సస్యశ్యామలం చేస్తామన్నారు. కరువు ప్రాంతమైన రాయచోటి ప్రాంతంలో తాగు, సాగునీటి కోసం అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు, ఈ ఐదు సంవత్సరాలలో మేము చేసే అభివృద్ధి శాశ్వతంగా నిలబడే విధంగా చేస్తామన్నారు. రాయచోటి పట్టణంలో అధునాతన పార్క్ కోసం రూ.3 కోట్లు తో పనులు చేపట్టబోతున్నామన్నారు . రాయచోటి, లక్కిరెడ్డిపల్లి మండలాలలో మైనార్టీల కోసం షాదీ ఖానాకు రూ. 2.5 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే రాయచోటి పట్టణంలో రూ.29 కోట్లు తో క్రిటికల్ కేర్ ఆసుపత్రి మంజూరు అయ్యింది. త్వరలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చే శంకుస్థాపన చేయనున్నామన్నారు. అలాగే మైనార్టీల కోసం మరో 20 పడకల ప్రసూతి ఆసుపత్రికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. త్వరలో నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. రాయచోటి నుంచి తిరుమలకు, విజయవాడకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. నూతన బస్సు సౌకర్యాలు కల్పించామన్నారు.



### ద్విచక్రవాహనంతో రూరల్ ఎమ్మెల్యే

# దోమలపై దండయాత్ర

నెల్లూరు రూరల్, (చైతన్యరథం) : నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్‌లలో జరుగుతున్న దోమలపై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా 18,19,20, 32,33 డివిజన్‌లలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్కూటర్‌పై పర్యటించారు. శుక్రవారం అన్ని డివిజన్ లలో జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా స్కూటర్‌పై తిరిగి పర్యవేక్షించారు. ప్రతి శుక్రవారం, శనివారం దోమలపై దండయాత్ర కార్యక్రమంలో స్వయంగా తానే పాల్గొంటానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26 డివిజన్‌లలో కూడా శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి దోమలపై దండయాత్ర కార్యక్రమం ప్రారంభమైంది. చిన్న వీధులలో కార్‌లో వెళ్లడం సాధ్యం కాదని, అందుకే స్కూటర్‌పై పర్యటించానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలతో 36వ డివిజన్లో క్లస్టర్ ఇంచార్జి డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు పర్యవేక్షణలో దోమలపై దండయాత్ర జరిగింది.

రూరల్ నియోజకవర్గంలో 44వ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 80 లో బెస్ట్ వీధి, అంజుమన్ వీధి, అనిత హాల్‌రోడ్డు అన్ని సందుల దోమల బెడద ఎక్కువగా ఉండటంతో శుక్రవారం ఉదయం 9 గంటలకు సైడ్ కాలువల్లో మున్సిపల్ సిబ్బంది ద్వారా దోమలు వాటి లార్వాలు చనిపోయేందుకు మందుని స్ప్రే చేశారు. ఈ మందు వల్ల దోమలు పెట్టే లార్వాలు అక్కడికక్కడే చనిపోతాయి. దోమలు పెరుగుదల అరికట్టడానికి, ఉన్న దోమలు చనిపోవడానికి ఈ మందు చల్లించారు.







# చిరస్మరణీయుడు పరిటాల రవి

## ◆రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ప్రజాప్రతినిధుల నివాళులు

రాప్తాడు (చైతన్యరథం): ప్రజా నాయకుడు పరిటాల రవి చిరస్మరణీయుడని, నేటికీ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని, ఆయన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. పరిటాల రవి వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఆయన ఘాట్ వద్ద ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. పోరాట యోధుడు రవి అని, ఆనాటి అరాచక శక్తులపై పోరాడి నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆనాడు పరిటాల రవి చేసిన పోరాటాలు, ఉద్యమాల కారణంగా మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సుఖ శాంతులతో జీవనం సాగించగలిగారన్నారు. తన తండ్రి రామచంద్రారెడ్డితో రవికి మంచి అనుబంధం ఉండేదన్నారు. ఒకనాడు తన తండ్రికి రవి ఫోన్ చేసి, సవితమ్మను ఎంపీటీసీగా పోటీ చేయాలని సూచించారని అన్నారు. ఆమె నీ వారసురాలు అంటూ తన తండ్రికి రవి ఆనాడే స్పష్టం చేశారన్నారు. మనుషుల వ్యక్తిత్వాలను చదవగలిగే శక్తి రవి సొంతమన్నారు. తనను ప్రేమిస్తే, ప్రాణమిస్తారని, ద్వేషిస్తే అదే స్థాయిలో గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లినా పరిటాల రవి అభిమానులు ఉన్నారన్నారు. ఇటీవల మంత్రిగా పర్యటనలకు వెళ్లగా, తన నియోజకవర్గం తెలుసుకుని, పెనుకొండ పరిటాల రవి ప్రాంతమని తెలిపారన్నారు. పరిటాల రవి మరణం లేని నాయకుడని, ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని పరిటాల ఎంతో తపించారన్నారు. ఆనాటి రోజుల్లో రాయలసీమకు నీరు ఇవ్వాలంటూ అల్మెట్టి డ్యామ్ దగ్గర ఆందోళనకు దిగిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

### భయం తెలియని సునీత

భర్త చనిపోయినా ఆయన ఆశయ సాధనకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో తప్పించారని మంత్రి సవిత తెలిపారు. ఎందరో వచ్చి నీకెందుకు రాజకీయాలు పిల్లలతో జాగ్రత్తగా ఉండు అంటే.. తాను పరిటాల రవి భార్యను.. భయపడే ప్రసక్తే లేదని సునీత స్పష్టం చేశారన్నారు. ప్రజలకు మేలు చేయడానికే నిర్ణయించారన్నారు. రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 2014-19 మధ్య ఆమె చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తోందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొచ్చారన్నారు. అందుకు సీఎం చంద్రబాబునాయుడు అంగీకారం తెలపడంతో, నిండు సభలో సునీత కళ్లవెంట ఆనందబాష్పాలు రాల్చారన్నారు. అదీ నియోజక వర్గ అభివృద్ధికి ఆమెకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ కూడా తండ్రి బాటలోనే నడుస్తూ, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం ప్రజల కోసం జీవిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.





### పెనుకొండలో పరిటాల రవి విగ్రహం

20 ఏళ్లే కాదు చిరస్థాయిగా ప్రజా నాయకుడు పరిటాల రవి ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని మంత్రి సవిత తెలిపారు. ఆయన విగ్రహాన్ని పెనుకొండలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పరిటాల అభిమానులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### బలహీన వర్గాలకు జీవితాన్ని అంకితం చేసిన పరిటాల రవీంద్ర: మంత్రి సవిత

పెనుకొండ: ఫ్యాక్షనిస్టుల అరాచకాలతో బలవుతున్న ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు మాజీ మంత్రి, పరిటాల రవీంద్ర అని మంత్రి సవిత అన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఆఖరి శ్వాస వరకూ పేద ప్రజల కోసం పోరాడిన ధీరుడు పరిటాల రవీంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడుగా, మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. రవీంద్ర అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని తెలియచేసారు. వచ్చే ఏడాదిలోగా పెనుకొండలో పోరాటాల యోధుడు పరిటాల రవి విగ్రహం ఏర్పాటు చేస్తామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### రవీంద్ర ఒక శక్తే కాదు.. వ్యవస్థ: పల్లె

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత పరిటాల రవీంద్ర అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కుటుంబ సభ్యులు భారీ ఎత్తున హాజరై రామగిరి మండలం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురంలో శుక్రవారం పరిటాల ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించారు. పరిటాల రవీంద్రతో 1993 నుంచి 2005 వరకు ఉన్న సన్నిహిత సంబంధాల్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిటాల కుటుంబ సభ్యులకు గుర్తు చేశారు. పరిటాల రవీంద్ర హయంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలో టిడిపి పార్టీ కోసం ఆయన చేసిన సేవలో ఎనలేని అన్నారు సామూహిక వివాహాలను నిర్వహించి ప్రజలకు మరింత దగ్గరయ్యారని తెలిపారు. అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ నాలుగు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఎన్నికల్లో పరిటాల రవీంద్ర తగిన పాత్ర పోషించారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు పరిటాల రవీంద్ర అండగా నిలిచారని అలాంటి వ్యక్తి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదే బాటలో పరిటాల కుటుంబం ముందుకు పోతుందని భవిష్యత్తులో మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పరిటాల రవీంద్ర ఆశ సాధనకు ఆ కుటుంబం పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సిందూర ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కందికుంట నివాళి

పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కార్యాలయంలో రవీంద్ర చిత్రపటానికి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.

### అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో

అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరయ్యారు. వారు రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని అన్నారు. ఫ్యాక్షనిస్టుల అరాచకాలతో బలవుతున్న ప్రజల పక్షాన నిలిచి అండగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడుబీ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కె. రామలింగారెడ్డి, రాయల్ మురళి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జియారత్ గౌస్ మోద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి కూచి హరి, ఏపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటే స్వామీదాస్, జిల్లా పార్టీ సభ్యులు సరిపూటి రమణ, పెరువల్లి కృష్ణకుమార్, జిల్లా నాయకులు కోనంకి గంగారం, డిష్ ప్రకాష్, గోనుగుంట్ల శ్రీనివాసులు, గడుపుటి నారాయణస్వామి, మల్ రాయుడు, మణికంటబాబు, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, రాష్ట్ర నాయకులు వెంకటప్ప, పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### పీడిత ప్రజలకు అండగా నిలిచిన నేత రవి

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు, తెలుగుదేశంపార్టీ రవి కిరణం పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా రవి ఘాట్ వద్ద మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఘన నివాళులు అర్పించారు. వెంకటాపురంలోని పరిటాల రవి నివాసానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి వెళ్లిన ఎం.ఎస్.రాజు మొదటగా రవీంద్ర ఘాట్ వద్ద పూలతో నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల రవీంద్ర సతీమణి, మాజీ మంత్రి సునీతమ్మను తన నివాసంలో కలిసి పరామర్శించారు. పరిటాల రవి పేదల కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పరిటాల రవీంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాయలసీమ అభివృద్ధి కోసం పరిటాల రవీంద్ర చేసిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ నాయకులు పాల్గొని పరిటాల రవీంద్రకు ఘన నివాళులు అర్పించారు.

### సాహసమే ఊపిరిగా నిలిచిన వీరుడు రవీంద్ర

హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి పెనుగొండ పట్టణం మడకశిర రోడ్డులోని తన కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ బికే పార్థసారధి మాట్లాడుతూ, జీవితాంతం సాహసమే ఊపిరిగా నిలిచిన వీరుడు రవీంద్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.













# చెరగని అభిమానం, బరువెక్కిన గుండెలతో పరిటాల రవీంద్రకు నివాళులు

- **జనసంద్రంగా వెంకటాపురం**
- **పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు**
- **3 రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు**
- **భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత**
- **ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవి పేరు ఉంటుంది.. పరిటాల సునీత**
- **మరో వందేళ్ల వరకు పరిటాల రవి పేరు నిలబడేలా చూస్తాం.. శ్రీరామ్**

రాప్తాడు (చైతన్యరథం): 20ఏళ్లైనా చెక్కు చెదరని అభిమానం.. ఆ ఆరు అక్షరాల పేరు, గంభీరంతో కనిపించే ఫోటో చూడగానే ఉప్పొంగే ఉద్వేగం.. ఏ నోట విన్నా మా అన్న అంటూ ప్రేమగా చెప్పుకునే అనురాగం.. ఇదీ రామగిరి మండలం వెంకటాపురంలో శుక్రవారం కనిపించిన దృశ్యాలు. మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాదిమంది అభిమానుల మధ్య జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. ముందుగా పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులర్పించారు. పరిటాల రవి ఘాట్ ను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులను పలకరిస్తూ ముందుకు సాగారు. వర్ధంతికి తరలివచ్చిన వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవిని కీర్తిస్తూ జానపద సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు.. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూరరెడ్డి, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయచౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపీఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు..

### కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత

రవి ఘాట్ వద్ద నివాళులర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి మాసం వచ్చిందంటే మా గుండెల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాదిమంది తరలివచ్చి ఆయనకు నివాళులర్పిస్తుంటే.. ప్రజల గుండెల్లో ఎంత బలంగా ఉన్నారో మాకు అర్థమవుతోందన్నారు. ఈ నేల ఉన్నంతవరకు పరిటాల రవిని ఎవరూ మరువరన్నారు. ఆరోజు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ఆహ్వానించడమే కాకుండా ఒక తండ్రిగా అండగా నిలిచారన్నారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లైనా ఇప్పటివరకు ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న అభిమానం చెక్కుచెదరలేదని అన్నారు. ఆయన భార్యగా ఉండటం నాకు దక్కిన ఒక గొప్ప వరం అన్నారు. ఆయన మరణం తర్వాత నేను ఎదుర్కొన్న కష్టాలు.. పగవాడికి కూడా రాకూడదన్నారు. ఆయనను ఒక ఫ్యాక్షనిస్టుగా ముద్రవేసే ప్రయత్నం చేశారని.. కానీ ఆయన ఫ్యాక్షన్ నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కలిగించి.. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

### వందేళ్ల తర్వాత పరిటాల రవి పేరు చెప్పుకునేలా చేస్తాం.. పరిటాల శ్రీరామ్

తన తండ్రికి నివాళులర్పించిన తర్వాత పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి తొలి వర్ధంతి నుంచి 20వ వర్ధంతి వరకు ఆయనపై ఉన్న అభిమానం చెక్కుచెదరలేదన్నారు. ఆయన మొదటి వర్ధంతి రోజు ఏ స్థాయిలో జనం వచ్చారో ఈరోజు కూడా అదే స్థాయిలో జనం కనిపిస్తున్నారన్నారు. రాజకీయంగా ప్రజా ఉద్యమాలలో ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ మరువలేమన్నారు. పరిటాల రవి కలలు కన్న విధంగా.. ఆయన ఆశయాల కోసం పనిచేస్తామన్నారు. మా అవసరం ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్లి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ రోజు మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలంతా అండగా నిలిచి ధైర్యం నింపారన్నారు. ఆ ధైర్యంతో 20ఏళ్ల పాటు కొనసాగామన్నారు. ఇక నుంచి రవి పేరును వందేళ్ల పాటు చెప్పుకునేలా విధంగా ముందుకెళ్తామన్నారు. నాకు తండ్రి లేని లోటును తీర్చిన ఈ ప్రాంత ప్రజల కోసం చివరి వరకు పని చేస్తానన్నారు..

### ఆ రోజుల్లో అరాచశక్తులకు ఎదురు నిలిచిన దమ్మున్న వ్యక్తి పరిటాల రవి.. ఎంపీ పార్థసారథి

1993 ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చాలా కష్ట కాలమని.. ధర్మవరం, తాడిపత్రి, పెనుకొండ వంటి ప్రాంతాల్లో కనీసం జెండా పట్టుకునే వారు లేకుండా పోయారన్నారు. ఇక్కడి అరాచక శక్తులకు ఎదురు నిలబడే వారు ఎవరున్నారని చూసినప్పుడు.. ఒక్క పరిటాల రవి మాత్రమే కనిపించారన్నారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి ఒంటి చేత్తో గెలవడమే కాకుండా... జిల్లా టీడీపీని ముందుకు తీసుకెళ్లారన్నారు. 1995లో నన్ను జడ్పీ ఛైర్మన్ గా చేసింది కూడా పరిటాల రవేనని గుర్తు చేసుకున్నారు. మనకు అండగా నిలిచిన వ్యక్తిని ఎప్పటికీ మర్చిపోకూడదని.. పదవులు ఈ రోజు ఉంటాయి.. రేపు పోతాయని.. మాట, వ్యక్తిత్వం శాశ్వతమన్నారు. మాట ఇస్తే దాని కోసం ఎంత దూరమైన నిలబడే వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఏరు దాటాక తెప్ప తెగిలేసే రాజకీయాలు నేడు చూస్తున్నామన్నారు. మన కోసం పని చేసిన కార్యకర్తల్ని విస్మరిస్తే.. భవిష్యత్ మూల్యం తప్పదన్నారు. పరిటాల రవి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు...

### పేదల ఆశా జ్యోతి పరిటాల రవీంద్ర... కాల్వ శ్రీనివాసులు

తనకు వ్యక్తిగతంగా రవీంద్రతో ఉన్న చనువుతో రాజకీయ అంశాలపై చాలా సార్లు చర్చించామని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు గుర్తు చేసుకున్నారు. ఆపద సమయంలో పార్టీకి ఆయన కొండంత అండగా నిలుస్తూ పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నూరిపోశారన్నారు. జిల్లాలో కరువు నేపత్యంలో పేదలు తమ ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయలేని పరిస్థితుల్లో వందలాది జంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరిపించారని గొప్ప వ్యక్తి పరిటాల రవి అన్నారు.

### పరిటాల రవి ఒక వ్యక్తి కాదు.. ఒక శక్తి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

ఒకప్పుడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలంటేనే భయపడేవారని.. అలాంటి సమయంలో పరిటాల రవి అందరికీ ధైర్యాన్ని నింపారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆ రోజు జిల్లాలో పార్టీ నిలబడిందంటే పరిటాల రవి వల్లనేనన్నారు. 20వ వర్ధంతి కాదు.. 100 వర్ధంతులైనా ఈ జనాభిమానం తగ్గదని.. ఆ పేరు అంటే ఒక వ్యక్తి కాదని.. ఒక శక్తి అన్నారు.

### ప్రాణాలు తీస్తారని తెలిసిన వెనక్కు తగ్గలేదు..హనుమంతరాయ చౌదరి

2004లో అధికారం పోయాక.. శత్రువులు పొంచి ఉన్నారని తెలిసినా వెనక్కు తగ్గని ధైర్యవంతుడు పరిటాల రవి అని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. ఆయనతో నాకు ప్రత్యేకంగా చనువు ఉండేదన్నారు. కొన్ని రోజులు బయటకువెళ్లి ప్రాణాలు కాపాడుకోవాలని సూచిస్తే.. నేను వెళ్తే నా వాళ్లు అన్యాయం అవుతారని ధైర్యంగా నిలబడ్డారని.. అలానే ప్రాణాలు కూడా కోల్పోయారని గుర్తు చేసుకున్నారు.

### బడుగు, బలహీన వర్గాల రాజకీయ అవకాశాలు కల్పించారు.. తిప్పేస్వామి

పరిటాల రవి ఎంతో మంది బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ఆయన ఆశయాలు ఎంతో గొప్పవని.. అందుకే ఆయన ప్రజల్లో గుండెల్లో ఉన్నారు. పరిటాల సునీత, శ్రీరామ్.. రవి ఆశయాలను కొనసాగిస్తున్నారని తిప్పేస్వామి అన్నారు.













29న మౌని అమావాస్య..

# మహాకుంభమేళాలో నో వీఐపీ జోన్



ప్రయాగరాజ్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్దఎత్తున పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. కాగా ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మౌని అమావాస్య రోజున ఆ ప్రదేశంలో వీఐపీ జోన్ ఉండదని.. ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని ప్రభుత్వం తెలిపింది. ప్రయాగరాజ్‌లోకి వాహనాలను అనుమతించబోమని వెల్లడించింది. ప్రజల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఆ ఒక్కరోజే దాదాపు 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున 12 కిలోమీటర్ల పొడవైన ఘాట్‌లు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ట్రాఫిక్, జనం రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక సిబ్బందిని మోహరించామన్నారు. 144ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న ఈ సందర్భానికి ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అఖిల భారతీయ అఖాడా పరిషద్ (ఏబీఏపీ) అఖాడాల (సాధువులు)కు ప్రత్యేక సూచన చేసింది. ఆరోజున 'అమృత్ స్నాన్'కు తరలిరానున్న 13 లక్షల అఖాడాలు తమకు కేటాయించిన సమయంలోనే త్రివేణి సంగమంలో స్నానమాచరించే ప్రక్రియను ముగించాలని సూచించింది. దీనివల్ల ఇతర భక్తులకు అసౌకర్యం కలగదని పేర్కొంది. జనవరి 29 ( మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (వసంత పంచమి), ఫిబ్రవరి 12 (మాఘ పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహ శివరాత్రి) పర్వదినాల్లో భారీగా భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నారు.



# రూ.50 లక్షల ఖరీదైన మద్యం సీజ్

న్యూఢిల్లీ: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో గత వారం రోజుల నుంచి ఢిల్లీలో ఎక్సైజ్ అధికారులు సుమారు 50 లక్షల ఖరీదైన 20 వేల మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన దాంట్లో 15,376 లీటర్ల దేశీయ, విదేశీ అక్రమ మద్యం ఉంది. 1.5 కోట్ల విలువైన 32 వాహనాలను కూడా పట్టుకున్నారు. అక్రమ మద్యం సీజ్ కేసులో ఇప్పటి వరకు 52 కేసులను రిజిస్టర్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత సీజ్ చేసిన మొత్తం మద్యంలో 25 శాతం ఎక్సైజ్ శాఖదే ఉంది. హర్యానాతో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యాన్ని పట్టుకునేందుకు ఎక్సైజ్ ఇంటెలిజెన్స్ బ్యూరో తీవ్రంగా పనిచేస్తున్నది. 70 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు.



ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

# ఎనిమిది మంది మృతి

ముంబయి: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. భండారా జిల్లాలోని ఓ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 8 మంది మృతి చెందినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. మరో ఏడుగురు గాయపడినట్లు తెలిపారు.

శుక్రవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్తే వెల్లడించారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. ఈ శబ్దం 5 కిలోమీటర్ల వరకు వినిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకుంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. కూలిన పైకప్పు శిథిలాల కింద పలువురు చిక్కుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారి కోసం గాలింపు చేపట్టారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ వైద్య సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# అత్యాచారాలకు పాల్పడితే ఉరిశిక్షే

◆చట్టసవరణ బిల్లుకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్

చెన్నై: మహిళలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపులు, అత్యాచారం, అత్యాచార యత్నాలకు సంబంధించిన నేరాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10న శాసనసభలో ఆమోదించిన చట్టసవరణ బిల్లుకు గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదం తెలిపారు. ఈ బిల్లు కంటే ముందు శాసనసభలో గతంలో ఆమోదించి పంపిన సుమారు పది బిల్లుల్ని మాత్రం పక్కనబెట్టి, ఈ బిల్లు మాత్రం ఆమోదించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రెండు చట్టాలకు సంబంధించిన సవరణలతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లు రూపొందించింది.

మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అత్యాచార యత్నాలు, సామూహిక అత్యాచారాలను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) చట్టాలను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా సవరణ చేసి ముసాయిదా చట్టాన్ని హోంశాఖ కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్ ఈనెల 10న శాసనసభలో ప్రవేశపెట్టారు.

ఈ ముసాయిదా చట్టాన్ని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ముసాయిదా చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపినట్లు రాజ్‌భవన్ నుండి ప్రకటన విడుదలైంది. ఈ కొత్త చట్టం ప్రకారం బాలికలు, యువతులు, మహిళలపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష, 12 ఏళ్లలోపు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష లేదా మరణ శిక్ష విధిస్తారు. 18 ఏళ్లలోపు బాలికలపై సామూహిక అత్యాచారాలకు పాల్పడితే జీవిత కారాగార శిక్ష లేదా ఉరిశిక్ష అమలు చేస్తారు.



అత్యాచారం కేసుల్లో బాధిత మహిళల వివరాలను బహిర్గతం చేస్తే మూడేళ్లు లేదా ఐదేళ్ళ జైలుశిక్ష, మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే మూడు నుంచి ఐదేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష విధించనున్నారు. యాసిడ్ దాడి వంటి కేసుల్లో పదేళ్ళ జైలు శిక్ష విధించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలపటంతో ఈ కొత్త చట్టం గురువారం నుండే రాష్ట్రమంతటా అమలులోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

# టీడీఎస్ రద్దు చేయాలి

◆సుప్రీంకోర్టులో పిల్.. తిరస్కరించిన ధర్మాసనం

న్యూఢిల్లీ: ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది.

ప్రతిచోటా అనుసరిస్తున్న టీడీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు. టీడీఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీనిని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.



# పెద్దపులి దాడిలో మహిళ మృతి





తిరువనంతపురం: వయనాడ్ జిల్లాలో శుక్రవారం పెద్దపులి దాడి చేయడంతో ఓ మహిళ మృతి చెందింది. వయనాడ్‌లోని మనంతవాడి సమీపంలోని కాఫీ తోటలో పని చేస్తున్న రాధ (45) అనే మహిళపై పులి దాడి చేసింది. అనంతరం మృతదేహంలో కొంత భాగాన్ని పులి తినేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇలా జరిగిందంటూ చుట్టుపక్కలవారు పెద్దఎత్తున నిరసనకు దిగారు. మనుషులపై అడవి జంతువులు దాడి చేయడం తగ్గిందంటూ అటవీశాఖ మంత్రి శశీంద్రన్ అసెంబ్లీలో ప్రకటించిన మర్నాడే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

క్రూర మృగాలు తమపై చేస్తున్న దాడులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ప్రజలు మనంతవాడి ఎమ్మెల్యే, కేరళ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. పదేళ్లలో జంతువుల దాడిలో ఎనిమిది మంది మృతి చెందారన్నారు. ఎన్నిసార్లు ఆటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళపై దాడి చేసిన పులిని పట్టుకోవాలని డిమాండ్ చేశారు. అయితే దానిని బంధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు..

## దళిత ఓట్లపై ప్రధాన పార్టీల గురి!

◆ఆ ఓటర్లు ఎవరిని ఆదరిస్తారో మరి!!

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు జరగబోతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు మూడు ప్రధాన పార్టీలు పోటీపడి ఓటర్లపై హామీలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కీలకంగా మారే దళిత ఓటర్లపై మూడు పార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించాయి. దీంతో ఈసారి ఢిల్లీలో దళితుల ఓట్లు మూడు పార్టీల మధ్య చీలిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయి. అంతేగాక మరో 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో దళితుల ఓట్లు ఉన్నాయి. ఢిల్లీలో ఆప్ రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి రావడంలో దళితుల ఓట్లు కీలకపాత్ర పోషించాయి. అయితే రెండుసార్లు ఆప్‌కు అధికారం కట్టబెట్టినా దళితుల జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు. దాంతో దళితుల్లో కొందరు ప్రస్తుతం ఆప్‌పై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆప్‌కు దళితుల మద్దతు తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




# ఎక్కడికక్కడ.. ఏరేస్తున్నారు!

## అమెరికాలో 500మంది అక్రమ వలసదార్లు అరెస్ట్

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు ఇప్పటికే అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. తాజాగా ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికావ్యాప్తంగా 500మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు. వందలమందిని దేశం నుంచి పంపించేశారు. ఈ వివరాలను శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు.



“ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ 538మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా. లైంగిక నేరాలవంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందలమంది అక్రమ వలసదారులను దేశంనుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు” అని కరోలిన్ వివరించారు.

జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. “గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షలమంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత.. ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం” అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ ఆదేశాలతో దక్షిణ సరిహద్దుల రక్షణకు 1,500మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ ఇటీవల వెల్లడించింది. ఇదిలా ఉండగా.. అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తున్న నేపథ్యంలో.. మెక్సికో తన సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్దఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది.

# రష్యా సైబర్ నేరగాళ్ల కొత్త పంథా

రష్యా సైబర్ నేరగాళ్లు కొత్త పంథాను అనుసరిస్తున్నారు. టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులుగా నటిస్తూ హ్యాకింగుకు పాల్పడుతున్నారంటూ బ్రిటిష్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ సోఫోస్ వెల్లడించిననట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. తొలుత స్కామర్లు లక్షిత వ్యక్తి కంప్యూటర్‌కు వేల సంఖ్యలో స్పామ్ సందేశాలు పంపుతారు. ఆ సందేశాల తాకిడికి యూజర్ ఉక్కిరిబిక్కిరవుతున్న తరుణంలో తాము ఆ సమస్యను పరిష్కరిస్తామంటూ హ్యాకర్లు ఐటీ సపోర్ట్ ఉద్యోగులుగా సంప్రదిస్తారు. ఆ సిస్టమ్ యాక్సెస్ పొందగానే ర్యాన్సమ్‌వేర్ ఇన్‌స్టాల్ చేసి, సమాచారాన్ని చోరీ చేస్తారు. ఇదంతా రిమోట్‌గానే జరుగుతుంది. పలు సంస్థలు నెట్వర్క్ మేనేజ్మెంట్, సెక్యూరిటీ వంటి వాటికోసం మేనేజ్డ్ సర్వీస్ ప్రొవైడర్స్ సేవలను పొందుతుండటంతో.. హెల్ప్ డెస్క్ మేనేజర్ అంటూ స్కామర్ బురిడీ కొట్టించినా గుర్తించలేని పరిస్థితి ఎదురవుతోందని సోఫోస్ వెల్లడించింది. “మైక్రోసాఫ్ట్ 365ని ఉపయోగించే సంస్థలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాం” అని పేర్కొంది. రష్యాకు చెందిన ఫిన్7, స్టార్మ్– 1811 వంటి సైబర్ ముఠాలు ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని, ముఖ్యంగా యూకేలోని సంస్థలను టార్గెట్ చేశాయని హెచ్చరించింది. ఇలాంటివి 15 ఘటనలు వెలుగుచూశాయని తెలిపింది.



# ట్రంప్ ప్రోగ్రామ్‌లో పన్నూ ప్రత్యక్షం!

## స్పందించిన భారత్

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రముఖులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొనగా.. అక్కడ ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ప్రత్యక్షమవడం ఆందోళనలకు కారణమైంది. ఈ పరిణామంపై భారత్ తాజాగా స్పందించింది. తమ దేశ భద్రతకు సంబంధించిన అంశాలను అమెరికా వద్ద లేవనెత్తుతూనే ఉంటామని స్పష్టం చేసింది. “భారత వ్యతిరేక కార్యకలాపాలు ఎప్పుడు జరిగినా అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. మా దేశ భద్రతపై ప్రభావం చూపే, భారత్ వ్యతిరేక ఎజెండాలపై ఆందోళనలను అక్కడి ప్రభుత్వం వద్ద లేవనెత్తడాన్ని కొనసాగిస్తాం” అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.



అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్.. లిబర్టీ బాల్‌లో ఏర్పాటు చేసిన ప్రముఖుల కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడే ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ కనిపించాడు. ఆహ్వానం లేకున్నా ఆ ఈవెంట్‌కు పన్నూ హాజరయ్యాడని, ఇతరుల సాయంతో టికెట్లను పొందినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ట్రంప్ వేదికపైకి వచ్చిన సమయంలో ‘యూఎస్ఏ, యూఎస్ఏ’ అని అక్కడున్నవారంతా నినాదాలు చేస్తుంటే, పన్నూ మాత్రం ఖలిస్థానీకి మద్దతుగా చిన్నగా నినాదాలు చేసినట్టు సమాచారం. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# టారిఫ్‌ల పెంపు వాళ్లకూ నష్టమే



తమ దేశ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తే అమెరికాలోని వినియోగదారులే అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. ఫిబ్రవరి 1నుంచి కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ట్రూడో మరోసారి దీనిపై స్పందించారు. జనవరి 20, ఫిబ్రవరి 1, ప్రేమికుల రోజు బహుమతిగా లేదా ఏప్రిల్ 1 ఇలా ట్రంప్ తన నిర్ణయంపై ఎప్పుడు ముందుకెళ్లినా తగినట్టు స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆయన నిర్ణయం అమలు చేస్తే అమెరికా వినియోగదారులే నష్టపోతారని హెచ్చరించారు.



# ‘మాట కలపడానికి మేం రెడీ’

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సంభాషించేందుకు తమ అధ్యక్షుడు పుతిన్ సిద్ధంగా ఉన్నారని రష్యా వెల్లడించింది. అమెరికా నుంచి సమాధానం కోసం వేచి చూస్తున్నట్టు తెలిపింది. అయితే, సమీప భవిష్యత్తులో అధినేతల మధ్య భేటీ ఉంటుందా? అన్న విషయంపై మాత్రం క్రెమ్లిన్ స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్–పుతిన్‌ల మధ్య సంభాషణ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో వర్చువల్‌గా మాట్లాడిన ట్రంప్.. అణ్వాయుధాలను తగ్గించే దిశగా ప్రపంచ దేశాలు పనిచేయాలన్నారు. రష్యా, చైనాలు కూడా వారి అణ్వాయుధ సామర్థ్యాలను తగ్గించుకోవడానికి మద్దతిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెన్నడీ మర్డర్ సీక్రెట్స్ బయటపడేనా?

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ, మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్ కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.



జాన్ ఎఫ్ కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్ కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. “ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలామంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా” అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్ కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్ హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు.

# షమీకి స్థానం దక్కేనా?

**●నేడు ఇంగ్లండ్‌తో భారత్ రెండో టీ 20 మ్యాచ్**



ఇంగ్లండ్‌తో భారత్ రెండో టీ 20 మ్యాచ్ శనివారం చెన్నైలో జరగనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో కోల్‌కతాలోని ఆడెన్‌గార్డెన్‌లో జరిగిన తొలిమ్యాచ్‌ను అలవోకగా నెగ్గిన టీమిండియా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లిన ఉత్సాహంతో రెండో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించగా.. భారత్ ఫైనల్ 11 లో ఎవరు ఉంటారనేది ఆసక్తికరంగా మారింది. అందులోనూ భారత పేసర్ మహమ్మద్ షమీ పైనే అందరి దృష్టి ఉంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. చెన్నై పిచ్ ఇటు స్పిన్‌తో పాటు పేస్ బౌలింగ్‌కు కూడా అనుకూలంగా ఉంటుంది. తొలి మ్యాచ్‌లో కేవలం ఒక్క స్పెషలిస్ట్ పేసర్ తోనే బరిలోకి దిగిన టీమ్ ఇండియా.. రెండో టీ20లో మాత్రం అదనంగా మరో స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌ను రంగంలోకి దించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో రవి బిష్ణోయ్ స్థానంలో షమీ పునరాగమనం చేయడం ఖాయమేనని తెలుస్తోంది. ఇదే జరిగితే దాదాపు 14 నెలల తర్వాత షమీ అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగు పెట్టినట్లవుతుంది. అర్షదీప్ తోపాటు కొత్త బంతిని షమీ పంచుకుంటాడు. మూడో పేసర్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య ఎలాగూ ఉన్నాడు. కానీ, తొలి మ్యాచ్‌లో కొత్త బంతితో అతడు పెద్దగా ప్రభావం చూపించలేదు. భారీగానే పరుగులు సమర్పించాడు. నితీష్ కుమార్ రెడ్డికి అటు బౌలింగ్ తోపాటు ఇటు బ్యాటింగ్ కూడా చేసే అవకాశం రాలేదు. రెండో మ్యాచ్‌కు అతడిని పక్కన పెట్టి స్పిన్ అల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను తీసుకునే అవకాశం లేకపోలేదు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. షమీ, సుందర్ జట్టులోకి వస్తే.. అప్పుడు ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో బౌలింగ్ విభాగం సమతూకంగా ఉండనుంది.

భారత జట్టు (అంచనా): అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకు సింగ్, హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి. అర్ష్ దీప్ సింగ్, మహ్మద్ షమీ.

ఇలాఉంటే ఒక్క మార్పుతో ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌కు తన తుది జట్టును ప్రకటించింది. మొదటి టీ20 బరిలోకి దిగిన టీముకు ఒక మార్పు చేసింది. పేసర్ గస్ అట్కిన్సన్ స్థానంలో బ్రేడన్ కార్సేకి ఛాన్స్ ఇచ్చింది. మిగతా టీమ్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. తొలి మ్యాచ్‌లో విఫలమైన లియామ్ లివింగ్టన్, జాకబ్ బెత్వెల్‌కు మరో అవకాశం ఇచ్చింది. ప్రధాన స్పిన్నర్‌గా అదిల్ రషద్‌నే ఎంచుకుంది. రెండో స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రేహాన్ అహ్మద్‌ను తీసుకుంటుందని క్రికెట్ వర్గాలు ఊహించాయి. కానీ, అదేమీ లేకుండానే తుది జట్టును ఖరారు చేసింది.

**ఇంగ్లండ్ జట్టు:**

బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్టన్, జాకబ్ బెత్వెల్, జామీ ఓవర్టన్, బ్రేడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్



సినర్



జ్వెరెవ్

# ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో సినర్, జ్వెరెవ్

**●సెమీఫైనల్‌లో గాయంతో జకోవిచ్ వాకోవర్**

ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్-2025 ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, ఇటలీకి చెందిన జానిక్ సినర్, జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్ తలపడనున్నారు. శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌ల్లో షెల్టన్‌పై సినర్, జకోవిచ్‌పై జ్వెరెవ్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగనుంది.

కెరీర్ లో 25వ గ్రాంగ్‌స్లామ్ నెగ్గి చరిత్ర సృష్టించాలనే సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ లక్ష్యానికి గాయం అడ్డుకట్ట వేసింది. సెమీస్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై మ్యాచ్‌లో బరిలోకి దిగిన జకోవిచ్ తొలి సెట్ అనంతరం గాయం కారణంగా ఇక ఆడే పరిస్థితి లేకపోవటంతో వాకోవర్ ఇచ్చేశాడు. గాయం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించి.. అభిమానులకు అభివాదం చేస్తూ కోర్టును వీడాడు. దీంతో ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలో జర్మనీ స్టార్ జ్వెరెవ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరాడు. ఈ సెమీ ఫైనల్‌లో తొలి సెట్ సుదీర్ఘంగా సాగి ఛాంపియన్లు బరిలోకి దిగితే గేమ్ ఎలా ఉంటుందనే దానికి చక్కటి ఉదాహరణగా నిలిచింది. ఓ వైపు గాయం బాధ పెడుతున్నా.. జకోవిచ్ మాత్రం పట్టువదల్లేదు. కానీ, జ్వెరెవ్ కూడా దూకుడు ప్రదర్శించాడు. దాదాపు గంట 21 నిమిషాల పాటు సాగిన తొలి సెట్‌ను జ్వెరెవ్ 7-6 (7/5) తేడాతో సొంతం చేసుకున్నాడు. ఒక్కో పాయింట్ కోసం ఇరువురూ తీవ్రంగా పోరాడారు. ఒకరి సర్వీస్‌ను మరొకరు బ్రేక్ చేసుకుంటూ ముందుకు సాగారు. అయితే, చివరికి జ్వెరెవ్ గెలిచాడు. మొదటి సెట్ ముగియగానే జకోవిచ్ వైదొలిగాడు.



జకోవిచ్-
చెదిరిన కల

మరో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇటలీకి చెందిన డిఫెండింగ్ ఛాంపియన్ సినర్ అమెరికాకు చెందిన బెన్ షెల్టన్‌ను ఓడించాడు. మొదటి సెట్ హోరాహోరీగా సాగినప్పటికీ తరువాత రెండు సెట్లను సినర్ అలవోకగా గెలుచుకున్నాడు. షెల్టన్‌పై 7-6 (7-2), 6-2, 6-2 తేడాతో సినర్ విజయం సాధించాడు.

# బౌలింగ్‌లో తిప్పేసిన జడేజా

**●రంజీ మ్యాచ్‌లో ఢిల్లీపై సౌరాష్ట్ర ఘనవిజయం**

జాతీయ జట్టుకు ఆడే స్టార్ బ్యాటర్లు రంజీ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగి బ్యాటింగ్లో విఫలమైనప్పటికీ.. బౌలింగ్‌లో మాత్రం స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సత్తా చాటాడు. ఫామ్ కోసం ఇబ్బంది పడుతున్న ప్రతి క్రికెటర్ రంజీల్లో ఆడాలని బీసీసీఐ చెప్పిన సంగతి తెలిసిందే. రోహిత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పెద్దగా పరుగులు చేయలేకపోయారు కానీ, జడేజా మాత్రం బ్యాటింగ్‌లో రాణించకపోయినా.. అదిరిపోయే బౌలింగ్‌తో తన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్ ల్లోనూ కలిపి 12 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఢిల్లీపై సౌరాష్ట్ర పది వికెట్ల తేడాతో అలవోకగా విజయం సాధించింది.



**పంత్ మరోసారి విఫలం..**

ఢిల్లీ జట్టులో అందరి కళ్లూ రిషబ్ పంత్ పైనే ఉన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో రాణించని అతడు ఫామ్ అందుకోవడానికి రంజీ బరిలోకి దిగాడు. కానీ, తన స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్ లో 1, రెండో ఇన్నింగ్స్ 17 పరుగులకే ఔటయ్యాడు. ఢిల్లీ సారథి, యువ క్రికెటర్ ఆయుష్ బదోని (60, 44) ఆ జట్టులో టాప్ స్కోరర్. రవీంద్ర జడేజా బౌలింగ్ దళం విజృంభించడంతో ఢిల్లీ ఏ దశలోనూ పోటీలో లేకుండా పోయింది. మొదటి ఇన్నింగ్స్లో జడేజా (5/66) దెబ్బకు ఢిల్లీ 188 పరుగులు చేసింది. అనంతరం సౌరాష్ట తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగులు చేసి 83 పరుగుల లీడ్ సాదించింది. రెండో ఇన్నింగ్స్ లో రవీంద్ర జడేజా (7/38) బెంబేలెత్తించాడు. దీంతో 94 పరుగులకే ఢిల్లీ కుప్పకూలింది. కేవలం 12 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సౌరాష్ట వికెట్ నష్టపోకుండా ఛేదించి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రవీంద్ర జడేజా నిలిచాడు. ఈ గెలుపుతో సౌరాష్ట్ర ఖాతాలోకి నాలుగు పాయింట్లు చేరాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో జడేజా ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం ఇది 36వ సారి కావడం విశేషం.

**శార్దూల్ మళ్లీ హాఫ్ సెంచరీ..**

జమ్ముకాశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబయి పోరాడుతోంది. రెండో ఇన్నింగ్స్ లోనూ టాప్ సెవెన్ బ్యాటర్లు త్వరగానే పెవిలియన్‌కు చేరారు. మొదటి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించిన శార్దూల్ ఠాకూర్ (70 నాటౌట్) మరోసారి అర్ధ శతకంతో జట్టును కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడికి తోడుగా తనుష్ కొటియన్ (40 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నాడు. వీరిద్దరూ ఇప్పటికే సెంచరీ భాగస్వామ్యం నిర్మించారు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 120 పరుగులు చేయగా.. జమ్ము కాశ్మీర్ 206 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ప్రస్తుతం ముంబయి 211/7 స్కోరుతో పోరాడుతోంది.

# అంతర్గతంగా చర్చించుకునే విషయాలన్నీ బయటకు చెప్పాల్సిన అవసరం లేదు

**●లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ పంత్**

జట్టు మీటింగ్‌ల్లో, డ్రెస్సింగ్ రూమ్‌ల్లో అంతర్గతంగా చర్చించుకునే విషయాలన్నింటినీ బయటకు చెప్పబోమని ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరను సొంతం చేసుకున్న రిషబ్ పంత్ తరువాత లక్కో సూపర్ జెయింట్స్ జట్టు కెప్టెన్‌గా నియమితులయ్యాడు. మెగా వేలంలో తీవ్ర పోటీ వచ్చినా.. లక్నో మాత్రం ఫైనల్ బిడ్డింగ్‌లో పంత్ కోసం రూ.27 కోట్లు వెచ్చించింది. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుందని ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఒక ఇంటర్వ్యూలో.. సోషల్ మీడియా వేదికగా వచ్చే ట్రోలింగ్, విమర్శల నుంచి జట్టు సభ్యులను ఎలా రక్షించుకుంటావనే ప్రశ్నకు పంత్ సమాధానం ఇచ్చాడు. అలాగే టీమ్ సహచరులకూ కీలక సూచనలు చేశాడు. అంతర్గతంగా సంభాషించుకొనే ప్రతి విషయాన్నీ బయటకు వెల్లడించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు. జట్టు అంతర్గత సమావేశాల్లో అనేక విషయాలు మాట్లాడుకుంటాం. కానీ, బయటకు వచ్చేసరికి ప్రతి ఆటగాడికీ కెప్టెన్‌గా మద్దతు ఇస్తానని చెబుతా. వారి వెనుకుండి అవసరమైన సాయం అందిస్తా. కొన్నిసార్లు ప్లేయర్లను ట్రోలింగ్ లేదా విమర్శల నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి విషయం ప్లేయర్లతో చెప్పాల్సిన అవసరమూ లేదు. కొన్నిసార్లు డ్రెస్సింగ్ రూమ్ విషయాలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇకపోతే, ఆటగాడిగా నా ముందున్న కర్తవ్యం 200 శాతం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించడమే. మైదానంలోకి దిగాక మరే ఇతర విషయం గురించి ఆలోచించను. మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్టు ఆడేందుకు ప్రయత్నిస్తా. జట్టు విజయాల్లో నా భాగస్వామ్యం ఉందా.. లేదా అనేది చూసుకుంటానని పంత్ తెలిపాడు. భారత జట్టుకు భవిష్యత్తు సారథి రిషబ్ పంత్ కావొచ్చంటూ వస్తోన్న వార్తలపైనా పంత్ స్పందించాడు. తనకు రోడ్డు ప్రమాదం జరగకముందు అలానే ఆలోచించేవాడినని.. ఇప్పుడు మాత్రం ఆటపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు. గతంలో నేనూ కెప్టెన్సీ గురించి ఆలోచించా. ప్రమాదం జరగకముందు చాలా తీవ్రంగా ఆలోచించిన దాఖలాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఏం జరగాలని ఉంటే అదే జరుగుతుందని భావిస్తున్నా. రోడ్డు ప్రమాదం చాలా అంశాలను నేర్పింది. ధోనీ గతంలో చెప్పినట్లు 'మన కర్తవ్యం మీద దృష్టిపెడితే.. ఫలితం దానంతట అదే వస్తుంది' అనే మాటలను ఇప్పుడు పాటిస్తున్నా. ఇలా చెప్పడం చాలా సులువు. కానీ, చేయడమే ఎంతో కష్టమని పంత్ అభిప్రాయపడ్డాడు.



# ఐసీసీ వన్‌డే జట్టులో భారత ఆటగాళ్లకు దక్కని చోటు

టీమిండియాకు ఘోర అవమానం జరిగింది. ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో టీమిండియా నుంచి ఒక్క ఆటగాడికీ చోటు దక్కలేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ లాంటి స్టార్లతో నిండిన టీమ్ నుంచి కనీసం ఒక్క ప్లేయర్‌కూ వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో చోటు దక్కకపోవడం కొత్త చర్చకు దారితీసింది. 11 మందితో కూడిన ఈ టీమ్‌కు కెప్టెన్‌గా శ్రీలంక బ్యాటర్ చరిత్ అసలంక ఎంపికయ్యాడు.

ఉపఖండానికి చెందిన 10 మంది ప్లేయర్లకు ఈ జట్టులో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇక జట్టులో శ్రీలంక నుంచి నలుగురు, పాకిస్థాన్ నుంచి ముగ్గురు, అఫ్గానిస్థాన్ నుంచి ముగ్గురు, విండీస్ నుంచి ఒకరికి ఛాన్స్ దక్కింది. భారత్ నుంచి ఒక్క ఆటగాడికి ఫైనల్ 11లో చోటు దక్కకపోవడానికి కారణముందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది టీమిండియా కేవలం మూడు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అందులో ఒక్క విజయం కూడా సాధించలేదు. టీ20 ప్రపంచ కప్ తోపాటు, టెస్టు ఛాంపియన్ షిప్ నేపథ్యంలో ఎక్కువగా టీ20లు, టెస్టులను మాత్రమే టీమ్ ఇండియా ఆడింది. శ్రీలంకతోనే మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగి ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. తొలి రెండు మ్యాచుల్లో లంక విజయం సాధించగా.. చివరి వన్డే టైగా ముగిసింది. మిగతా జట్ల కంటే శ్రీలంక, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ ఎక్కువగా వన్డే ఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడటంతో ఆ దేశాల ఆటగాళ్లకు అవకాశం దక్కి ఉంటుందని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.

**ఐసీసీ ఎన్‌డే టీమ్ ఇదే..**

సైమ్ అయూబ్ (పాకిస్థాన్), రహ్మానుల్లా గుర్బాజ్ (అఫ్గానిస్థాన్). పాథున్ నిస్సాంక (శ్రీలంక), కుశాల్ మెండిస్ (శ్రీలంక), చరిత్ అసలంక (కెప్టెన్) (శ్రీలంక), షెర్ఫానె రూథర్ఫోర్డ్ (వెస్టిండీస్), అజ్మతుల్లా ఒమర్జాయ్ (అఫ్గానిస్థాన్), వనిందు హసరంగ (శ్రీలంక), షహీన్ షా అఫ్రిది (పాకిస్థాన్), హారిస్ రవూఫ్ (పాకిస్థాన్), ఏఎం ఘజాన్ఫర్ (అఫ్గానిస్థాన్).



రెబా మోనికా జాన్

# 'అనూజా'పైనే ఆస్కార్ ఆశలు!

'బెస్ట్ లైవ్ యాక్షన్' క్యాటగిరీలో 97వ అకాడమీ అవార్డుల నామినేషన్‌లో చోటుదక్కించుకున్న లఘుచిత్రం 'అనూజా'.. ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. సామాజిక సమస్య ఇతివృత్తంగా రూపొందిన ఈ చిత్రానికి గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఆస్కార్ రేసులోవున్న ఐదు చిత్రాల్లో ఒకటిగా నిలిచిన అనూజా కథేంటి? అందులో నటించిన చిన్నారులు ఎవరు అని సినిమా ప్రేమికులు ఆరా తీస్తున్నారు. సినిమాలో మాదిరిగానే రియల్ లైఫ్‌లోనూ సజ్దా జీవితం ముళ్లబాటే. ఢిల్లీలో బాల కార్మికురాలైన చిన్నారిని సలామ్ బాలక్ ట్రస్ట్ చేరదీసింది. అదే సజ్దా జీవితంలో పెద్ద మలుపు. వెట్టిచాకిరీ నుంచి విముక్తిపొంది.. ట్రస్ట్ దగ్గరే ఆశ్రయం పొందిన సజ్దా.. తరువాత ఆ ట్రస్ట్ సహకారంతోనే సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఇప్పటికే ది బ్రెయిడ్ చిత్రంలో నటించగా.. అనుజా రెండో మూవీ.

రీల్ స్టోరీ చూస్తే.. ఢిల్లీకి చెందిన తొమ్మిదేళ్ల అనుజాది నిరుపేద కుటుంబం. అక్కతో కలిసి దుస్తుల ఫ్యాక్టరీలో పనిచేస్తూనే.. చదువుకోవాలన్న పట్టుదలతో ఉంటుంది. చదువుల గురించి అక్క చెప్పిన మాట విన్నాక.. స్కూలుకెళ్లాలన్న ఆసక్తి



మరింత పెరుగుతుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా అనుజాకు చదువుకునే అవకాశం వస్తుంది. తదనంతర పరిస్థితులు, అక్కచెల్లెళ్ల మధ్య సరదాగా సాగే సన్నివేశాలను ఆసక్తిగా మలుస్తూ ఈ షార్ట్‌ఫిల్మ్‌ను తెరకెక్కించారు ప్రముఖ దర్శకుడు ఆడమ్ జె గ్రేవ్స్. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇలాంటి ఎంతోమంది బాలికల సమస్యల్ని, బాలకార్మిక వ్యవస్థను కళ్లకు కడుతుందీ చిత్రం. మార్చి 2న అకాడమీ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో.. అవార్డుపై భారత్ ఆశలను సజీవంగా ఉంచింది అనూజ!

## హీరో మహేశ్ ఐడియా...
# అదే వెంకటేశ్ సినిమా



రజనీకాంత్ 'జైలర్' చూసిన తర్వాత హీరో మహేశ్ బాబు ఇచ్చిన సలహాతో రాసుకున్న కథే 'సంక్రాంతికి వస్తున్నాం' అంటున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ హీరోగా చేసిన సినిమా ఘన విజయాన్ని అందుకున్న సందర్భంలో అనిల్ ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

"నాకెప్పుడు ఖాళీ సమయం దొరికినా జంధ్యాల, ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డిలాంటి గొప్ప దర్శకులు సృష్టించిన అద్భుతాలు చూస్తుంటా. వాళ్ల సినిమాలు చూస్తున్నప్పుడు కొన్ని పాత్రలు, సన్నివేశాల నుంచి స్ఫూర్తి పొంది, కొత్త సన్నివేశాలు రాసుకుంటా. బుల్లిరాజు పాత్ర కావాలనే పెట్టాను. ఓటీటీల్లో వచ్చే వెబ్ సిరీస్‌లు చూసి పిల్లలు ఆ భాషకు అలవాటు పడుతున్నారు. దానివల్ల జరిగే ప్రమాదం ఎలాంటిదో చెబుదామన్న ఉద్దేశంతోనే ఆ పాత్ర క్రియేట్ చేశా. థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకులు బాగా ఆస్వాదిస్తున్నారు"

"'సంక్రాంతికి వస్తున్నాం'కు సీక్వెల్ ఉంటుంది. కథ ఎక్కడ పూర్తైందో అక్కడే మొదలవ్వొచ్చు. పోలీస్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేసే మీనాక్షి మళ్లీ ఎదురింటిలో దిగడం.. బయట కాపలా కాసే భాగ్యం.. గోడ వెనుకనుంచి మీనాక్షిని చూసే వెంకటేశ్.. ఈసారి వెంకటేశ్ గర్ల్‌ఫ్రెండ్ దగ్గరకు వెళ్లకుండా కాపలా కాసే మామగారు.. ఇలా చాలా ఆలోచనలున్నాయి. ఏదోక సంక్రాంతికి మాత్రం కచ్చితంగా వస్తాం. ప్రేక్షకులు ఆ అవకాశం ఇవ్వాలి"

"చిరంజీవి 'గ్యాంగ్ లీడర్', 'రౌడీ అల్లుడు', 'ఘరానా మొగుడు' చిత్రాల్లో ఆయన పాత్రలకు డిఫరెంట్ యాటిట్యూడ్ ఉంటుంది. దాన్ని పట్టుకున్నాం. ఆయన ఎలా మాట్లాడాలి? ఎలాంటి హావభావాలు పలికించాలి? అన్నది డిజైన్ చేసుకున్న తర్వాత పూర్తి స్క్రిప్టును రాసుకుంటాం. నా ఐడియా ఆయనకు నచ్చింది. సినిమా చేయడానికి ఆసక్తిగా ఉన్నారు. చిరంజీవిది మాస్ కామెడీ. సో, బాక్సాఫీస్ బద్దలుకొట్టే ఎంటర్‌టైనర్‌తోనే వస్తాం". అన్నారు అనిల్ రావిపూడి.



## 'టాక్సిక్'లో నయన్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ 'టాక్సిక్'ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారంటూ ఎంతోమంది కథానాయికల పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ప్రాజెక్టులో నయనతార భాగమైనట్టు బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "ప్రస్తుతం నేను రాకింగ్ స్టార్ యశ్ సినిమా షూటింగులో బిజీగా ఉన్నా. దీనిలో నయనతార కూడా భాగమయ్యారు. ఇంతకు మించి వివరాలను ఇప్పుడే వెల్లడించకూడదు. త్వరలోనే గీతూ మోహన్ దాస్ ప్రకటన చేస్తారు. అప్పటి వరకు వేచిచూడండి" అని అక్షయ్ పేర్కొన్నారు. నయనతార ఏ పాత్రలో కనిపించనున్నారనే దానిపై స్పష్టత లేదు. ఇక ఇందులో బాలీవుడ్ నటి కరీనాకపూర్ కూడా నటించనున్నట్టు తొలుత వార్తలు వచ్చాయి. అయితే వీటిపై గతంలో టీమ్ స్పందిస్తూ అధికారిక సమాచారం కోసం వేచి ఉండాలని కోరింది.



## ప్రతీదీ చివరిదిగానే భావిస్తున్నా

'సిటడెల్: హనీ బన్నీ'లో యాక్షన్ సన్నివేశాలతో ఆకట్టుకున్న సమంత ప్రస్తుతం సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నట్టు చెబుతున్నారు. సవాలుగా అనిపించే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్టు ఒక ఇంగ్లీష్ మ్యాగజీన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అలాగే రాజ్ అండ్ డీకేతో కలిసి వర్క్ చేయడానికి కారణాన్నీ చెప్పారు. "సాధారణ సినిమాలు అంగీకరించొచ్చు. కానీ, నా జీవితంలో ప్రతి దానినీ చివరిదిగా భావించే దశలో ఉన్నాను. కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటిని మాత్రమే చేస్తా. అలాంటి కథలను మాత్రమే అంగీకరిస్తున్నా" అన్నారు. రాజ్ అండ్ డీకే "ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారు. వారితో కలిసి వర్క్ చేయడం సంతృప్తిగా ఉంటుంది. గొప్ప సినిమాలో నటించాననే భావన రాకపోతే వర్క్ చేయలేను" అన్నారు సమంత. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఈ సిరీస్ సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుకు ఉత్తమ విదేశీ భాష విభాగంలో నామినేట్ అయ్యింది. ప్రస్తుతం సమంత 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు.



# ఫ్యామిలీమ్యాన్ -3.. పేకప్

భారత్‌లో అత్యంత ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న వెబ్‌సిరీస్ 'ది ఫ్యామిలీమ్యాన్' ఒకటి. ఇప్పటివరకూ రెండు సీజన్లు అలరించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ మూడో సిరీస్ సిద్ధమవుతోంది. మనోజ్ బాజ్పాయ్ కీలక పాత్ర పోషించగా.. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'ఫ్యామిలీమ్యాన్: సీజన్3' షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా నిర్వహించిన టీమ్ వేడుకలో నటీనటులతో పాటు, సాంకేతిక బృందం పాల్గొంది. మనోజ్ బాజ్పాయ్, గుల్పనాగ్, ప్రియమణితో పాటు కథానాయిక సమంత కూడా సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను క్రియేటర్స్ రాజ్ అండ్ డీకే ఎక్స్ వేదికగా పంచుకుంటూ.. "ఫ్యామిలీమ్యాన్ సీజన్3' పూర్తయింది. సిరీస్ కోసం పనిచేసిన నటీనటులు, సాంకేతిక బృందానికి ధన్యవాదాలు. నిజంగా ఇది అత్యంత కష్టమైన షూటింగ్" అని పేర్కొన్నారు. థ్రెట్ అనాలిసిస్ అండ్ సర్వైలెన్స్ సెల్‌లో ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా పనిచేసే శ్రీకాంత్ తివారీ టీమ్ తొలి సీజన్‌లో ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేస్తే, సీజన్ 2లో తమిళ టైగర్స్ దాడిని తిప్పికొట్టింది. మూడో సీజన్‌లో కొవిడ్-19, ఈశాన్య రాష్ట్రాలపై చైనా అటాక్స్, చైనా కుట్రలను శ్రీకాంత్ తివారీ టీమ్ ఎలా కనిపెట్టింది? ప్రతిఘటించే సమయంలో ఎదురైన సమస్యలేంటి? వంటి ఆసక్తికర అంశాలను చూపించనున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటున్న 'ఫ్యామిలీమ్యాన్ 3' ఈ ఏడాది చివరి నాటికి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశముంది.